వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 13, డిసెంబర్, 2022 16 పేజీలు

## విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను అందించిన కేటిఆర్


లాప్‌ట్యాబ్‌లను అందిస్తున్న దృశ్యం 16లో..




2లో..

## ఆదాయమే లక్ష్యంగా .. కల్తీ



కొంత మంది వ్యాపారులు స్థానికంగా తినుబండరాలు (ఆహార) ప్యాకెట్లను చిన్నచిన్న దుకణాల్లో విచ్చలవిడిగా అమ్మకాలు సాగిస్తున్నారు. ప్రధానంగా చిన్నపిల్లల చిరుతిండ్లకు సంబంధించి కాలం ముగిసిన ఆహార పదార్థాలను అమ్ముతున్నట్లు ఆరోపణలున్నాయి. ఆదాయమే లక్ష్యంగా అన్నింటిలోనూ కల్తీ చేస్తూ అందినకాడికి దోచకుంటున్నారని విమర్శలు గుప్పుమంటున్నాయి. పసిపిల్లల అరోగ్యాలకు ప్రమాదం

- కాలం చెల్లిన తినుబండరాలతో ఆరోగ్యం కరాబు
- పెద్దవారిని సైతం ఆకర్షించేలా అందమైన ప్యాకెట్లు
- బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ ఆహార పదార్థాలు

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

ఆహార పదార్థాల్లో కల్తీతో అనారోగ్యం బారిన పడేవారి సంఖ్య రోజురోజుకూ ఎక్కువైపోతోంది. ఆహార పదార్థాల విషయంలో జాగ్రత్తగా ఉండకపోతే ప్రాణాలకు పెను ప్రమాదం తప్పదని వైద్యానిపుణులు హెచ్చరిస్తున్నారు.! ఆదాయమే లక్ష్యంగా అడుగడుగునా కల్తీ జరుగుతోంది. జిల్లా వ్యాప్తంగా పలు కిరాణాలు, బేకరీల్లో ఎక్కడ చూసినా రోజుల తరబడిన కల్తీ ఆహారం అమ్ముతున్నారని కొనుగోలు దారుల నుంచి వినికిడి.

## కౌలు రైతు బయటపడేదెట్లా!

- మబ్బులు.. చిరు జల్లులు
- ఎండ జాడే లేదు
- టార్పలిన్‌ల సరఫరా లేదు

2లో..



ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్

రైతుకు ఎప్పుడు కష్టాలే.. చివరి వరకు పంట చేతికి వస్తుందో లేదో అనే గ్యారంటీ లేదు. ఒకవేళ ఎలాంటి అడ్డంకులూ లేకుండా పంట చేతికొచ్చే సమయంలో వాన దేవుడి అగ్రహంతో రైతుల పరిస్థితి ముందు నుయ్యి.. వెనక గొయ్యి అనే చందంగా తయారైంది.జిల్లాలో ఈసారి దిగుబడి పర్వాలేదనే అభిప్రాయంతో ఉన్న రైతుల ఆశలపై ఈ చిరుజల్లులు నీళ్లు చల్లుతున్నాయి. నేరుగా మిసన్ కోసిన వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రంకు తెచ్చి ఇక్కడే అరబెట్టి ప్రభుత్వ నిబంధలనకు అనుగుణంగా తేమ శాతం వచ్చే వరకు అరబోసి అటు తర్వాతనే కాంటాలు పెట్టాల్సిఉంటుంది.

## రోడ్ల మరమ్మత్తులను వేగవంతం చేయాలి

వివరాలు 2లో..



- ధాన్యం కొనుగోళ్లను సమర్ధవంతంగా నిర్వహించాలి
- సమగ్రాభివృద్ధికి అధికారులు కట్టుబడి పనిచేయాలి
- రాష్ట్ర గిరిజన, మహిళా, శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్, ప్రభాతవార్త: ఏజెన్సీ ప్రాంతంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలని రాష్ట్ర గిరిజన, మహిళా, శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో రోడ్ల భవనాలు, పంచాయితీ రాజ్, గిరిజన సంక్షేమం, ధాన్యం కొనుగోళ్లు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, పోడు భూములు పట్టాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ కె. శశాంక అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

## పోలీస్ కమీషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే, మేయర్


వివరాలు 16వ పేజీలో



# ఆదాయమే లక్ష్యంగా కల్తీ

(మొదటి పేజీ తరువాయి..)

నిత్యం స్కూల్‌కి వెళ్ళే పసిపిల్లలు తెలిసి తెలియక వివిధ షాపుల్లో అనేకంగా వివిధ తినుబండరాలు (ఆహార) ప్యాకెట్లను కొంటున్నారు. చాలా మందికి గత కొన్ని నెలలుగా వివిధ వ్యాధులతో అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలుస్తోంది. దీంతో గడిచిన కొద్ది నెలలుగా మండలంలోని వివిధ పాఠశాల్లోకి పిల్లలు వెళ్లలేక పోతున్నారని విశ్వనీయంగా తెలిసింది. కొందరైతే పిల్లలు పరీక్షలు ఉన్న కానీ తాము స్కూల్‌కు రావడంకు ఆరోగ్యం సహకరించక ఇబ్బందులు పడుతున్నామని. స్వయంగా పిల్లలే స్కూల్ టీచర్లకు మేసేజ్‌లు పెట్టడం జరుగుతుంది. ఈ పై విషయంపై ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయులు, నిర్వాహకులు పిల్లల తల్లిదండ్రులకు పలు సందార్భాల్లో సూచించినట్లు వీశ్వసనీయంగా తెలిసింది.

### పెద్దవారిని సైతం ఆకర్షించేలా అందమైన ప్యాకెట్లు

జిల్లాలో లెక్కలేని చిన్నాచితక దుకాణాలతో పాటు కొన్ని హోల్‌సెల్ షాపుల వరకు అందులో వివిధ రకరకాల బ్రాండ్ల పేరుతో చలామణి అవుతున్న కల్తీ ఆహారం అని గ్రహించడం కొనుగోలు దారులు గుర్తించడం కష్టం. కొన్ని హోల్‌సెల్ షాపుల నుంచి మొదలు కొని ఆయా గ్రామాల్లోని చిన్నచితుకా దుకాణాల వరకు వివిధ రకరకాల అందమైన ప్యాకెట్లు దర్శనమిచేవి చిన్నారులనే కాదు పెద్దవారిని సైతం ఆకర్షిస్తాయి వారి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయి. ప్రయాణాల్లో కాలక్షేపం కోసం తీసుకునే ఇట్లాంటి ఆహారం ఆ తర్వాత ఒక వ్యసనంగా మారిపోతుంది చిన్నపిల్లలైతే ఈ ప్యాకెట్లను కొనివ్వనిందే స్కూల్‌కి వెళ్ళని పరిస్థితి ఏర్పడింది అంటే ఏ విధంగా వ్యవసనాలకు అలవాటు పడ్డారో గ్రహించాల్సిన అవసరం ఎంతైన ఉంది.

### బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ ఆహార పదార్థాలు

పిల్లలకి ఐదో పదో చేతిలో పెడితే వాళ్లే వెళ్ళి కొరుక్కుని తెచ్చుకుంటున్న ఆహారం ఆ తర్వాత తమ పిల్లలకు తీవ్ర అనారోగ్య సమస్యలు తెచ్చిపెడుతుందన్న విషయాన్ని గమనించి తల్లిదండ్రులు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. కొన్ని బేకరీల్లోకి, ఇప్పటికే వివిధ గ్రామాల్లో సందు చివర్లోని షాపుల్లోకి చేరుతోంది పలు బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ ఆహార పదార్థాలు. పిల్లలకు ఎక్కడబగితే అక్కడ అందుబాటులో రావడంతో యథేచ్ఛగా అమ్మకాలు జరుగుతున్నాయి. కొన్ని బ్రాండెడ్ ప్యాకేజీ ఆహార పదార్థాలు తినడమే ఆహారానికి ఆరోగ్య సమస్యలు తెచ్చిపెడుతుందని ఆరోగ్యా సమస్యలు చెబుతుంటే అదే బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ ఆహారాన్ని తయారుచేసి జనం మీదకు వదులుతున్నారు.

నిల్వ, కెమికల్స్ ఆహార పదార్థాలు ఆరోగ్యాలను దెబ్బతీస్తాయని..డాక్టర్లు

పిల్లలకు రంగురంగుల ఆహార పదార్థాలను తయారుచేసి వాళ్ళు ఆకర్షిస్తున్నారు. నకిలీ ఆహార తయారీ సంస్థలు పిల్లల కోసం రకరకాల బొమ్మలను ప్యాకెట్లపై ముద్రించి వాటిని దర్జాగా అమ్మేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో పిల్లలు వాటిని తినడం ద్వారా అనేక రకాల అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ముఖ్యంగా ప్యాకెట్స్ ఫుడ్లలో కలిసి కెమికల్స్ ఎక్కువగా రోజులు నిల్వ ఉండటానికి వాడే పదార్థాలు పిల్లల ఆరోగ్యాన్ని పూర్తిస్థాయిలో దెబ్బతీస్తాయని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు.

### కల్తీ ఆహారాన్ని నియంత్రిచడంలో విఫలం.?

నకిలీ ఆహార పదార్థాల అమ్మకాలు కొనసాగుతున్న చిన్నచిన్న షాపుల్లో పెట్టి అందంగా దండలా వేలాడ తీసే ఆహార పదార్థాలు పిల్లలను ఇట్టే ఆకర్షిస్తాయి ఇలాంటి ఆహార పదార్థాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. లేదంటే జిల్లాలో కోట్ల రూపాయల వ్యాపారం కల్తీ ఆహార పదార్థాల రూపంలో జరుగుతున్న ఎక్కడా ఏ అధికారి వీటిపై నిఘా పెట్టరు. ఎక్కడ ఎవరీని అరెస్టు చేయరు ఎక్కడో చోట పిల్లలకు అనారోగ్యం వచ్చిందని మీడియాలో హడావిడి జరిగితే ఆ ఒక్క పూట ఆ ఒక్క వ్యపారిపై చర్యలు తీసుకోని చేతుల దులుపుకోవడం తప్పా పూర్తి స్థాయిలో కల్తీ ఆహారాన్ని నియంత్రిచడం లేదని ప్రజల్లోంచి విమర్శలు.? ప్రస్తుతం జరుగుతున్న వ్యవహారంపై కాలం చెల్లిన తినుబండాలరాల అమ్మకాలు, నకిలీ పదార్థాల నిషేదంపై అధికారులు తూతూ మంత్రంగా కొన్ని చోట్ల తనికీలు దాడులు అంటూ కాలక్షేపం చేస్తున్నారే? గాని తయారీ దారులపై నకిలీ ఆహారం తయారు చేస్తున్న వారిపై పూర్తి స్థాయిలో, మార్కెటింగ్ చేస్తున్న వారిపై సరైన చర్యలు తీసుకోవడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి.

# రోడ్ల మరమ్మత్తులను వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయితీ తండాలలో డ్రైనేజీలు, రోడ్ల ప్రతిపాదనలు పంపాలన్నారు. అదేవిధంగా ఇల్లందు నుండి పాకాల వెళ్లే రహదారిలో బ్రిడ్జి నిర్మాణాలను త్వరగా చేపట్టాలన్నారు. కురవి నుండి జంగిలిగొండ, గార్ల రాంపూర్ బ్రిడ్జి, భూపతిపేట నుండి కొత్తగూడ వెళ్లే రహదరిలో మంజూరైన బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి అందు రైతుల వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలచేసి రైతు ఖాతాలో నేరుగా డబ్బులు పడేవిధంగా చూస్తుందన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ పంచాయితీ రాజ్ ఆధ్వర్యంలో రహదారులు మరమ్మతులు భారీగా ఉన్నాయని వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రధానంగా చిన్ననాగారం నుండి ఎర్రబెల్లి గూడెం రోడ్డు నిర్మాణంను వెంటనే చేపట్టాలన్నారు. పోకల తండ కల్వర్టు ఇటీవల పడిన భారీ వర్షాల కారణంగా కూలిపోవడంతో మరమ్మత్తులు చేయాలన్నారు. మిషన్ భగీరథ కనెక్షన్‌లో ట్రయల్ రన్ నిర్వహించిన తర్వాతనే పైప్ లైన్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎం. డేవిడ్, జెడ్పీ సీఈవో రమాదేవి, సన్యాసయ్య, ఇంజనీరింగ్ అధికారులు తనేశ్వర్, సురేష్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతు బయటపడేదెట్లా!

(మొదటి పేజీ తరువాయి..)

కానీ వర్షాల కారణంగా ధాన్యంను అరబోసేది ఎట్లా.. కాంటాలు పెట్టేది ఎట్లా అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 10రోజులుగా రైతులు తమ ధాన్యంను కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి రాసులుగా పోసి ఉంచారు. వర్షాలు పడుతున్న సమయంలో ప్రభుత్వమే ముందుకు వచ్చి తమను ఆదుకోవాలని అన్నదాతలు వేడుకుంటున్నారు.

రైతులను అన్ని విధాలుగా అదుకుంటున్నామని చెప్పే ప్రభుత్వం కనీసం టార్బల్స్‌నైనా సరఫరా చెయ్యాల్సి ఉంది. కానీ అలాంటి సహాయం ఏమీ చెయ్యకపోవడంతో రైతులలే పట్టాలను కొనుగోలు చేస్తున్న పరిస్థితి నెలకొన్నది. మరికొందరు రైతులు పట్టాలు కిరాయికి తెచ్చుకుంటున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసేవారికి పట్టాల కొనుగోలుకు కూడా వాళ్లకు ఇచ్చే వాటాలో జమచేస్తుంది. అలాంటప్పుడు కొనుగోలు కేంద్రాల వాళ్ల ఏమైనా రైతులకు ఇచ్చారా లేదా అనేది అరాతీసే తీరిక అధికారులకు లేదు. ఎందుకంటే అసంఘటితంగా ఉండే రైతులు ప్రశ్నించరు గనుక.

అనేక ఏండ్లుగా పాతవారే కొనుగోలు కేంద్రంలో వాళ్లే కొనటం జరుతుంటే ఇన్ని సంవత్సరాలలో ఎన్ని టార్బర్లు కొనుగోలు చేశారో అనేది కొనుగోలు కేంద్రం వద్దనే బోర్డుపెట్టాల్సి ఉండే, టార్బళ్లకు ఎంత పర్సంటేజి ఇస్తున్నారో రైతులకు తెలిసి ఉంటే కొనుగోలు కేంద్రంవాళ్లను నిలదీసే అవకాశం ఉంటుంది. అసలు భూమి ఉన్న రైతుల్లో 80శాతం కౌలుకే ఇచ్చారు. ముందుగానే కౌలు తీసుకున్నారు ఎందుకంటే పంట సరిగాపండకపోయినా వర్షాలవల్ల నష్టం వచ్చినా కౌలు రైతు తగ్గించి ఇచ్చే ఆస్కారం ఉండటంతో ముందుగానే కౌలు తీసుకున్న తర్వాతనే ఇచ్చుడు. దీంతో పంటనష్టం జరిగితే మునిగేది కౌలు రైతే. ప్రభుత్వం ఇచ్చే రైతు బంధు 10వేలు ఒక్క పంటే పండేది కాని ప్రభుత్వం ప్రజలసొమ్మును ఎకరానికి 10వేలు ఇస్తున్నది. మరోవైపు కౌలు రైతు నుండి 10వేల నుండి 12వేలవరకు తీసుకుంటున్నారు. అసలు భూమిని ఉన్న రైతు చమటోడ్చకుండానే ఎకరానికి 20 నుండి 22వేల వరకు లాభపడుతుండగా కౌలు రైతు ప్రకృతి పై భారం మోపి పంటలు పండించాల్సి వస్తుంది. ప్రకృతి కన్నెర్ర చేసినా, రోగాలు వచ్చినా నిండా మునిగేది ఈ కౌలు రైతే. ఈ రైతులను అదుకునే ప్రభుత్వాలు లేవు. దీంతో కైలురౌతులు అప్పుల భారంతో ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయి.

వానలు పడుతున్న తరుణంలో కోతకు సిద్దంగా ఉన్న వరిపంటను కోద్దామంటే ఈ చిరుజల్లులు అపై మబ్బులు ఉండటంతో వరికోతకురైతులు బయపడుతున్నారు. ఎండకొట్టేది ఎప్పుడు ధాన్యంను అరబోసేది ఎప్పుడు తేమశాతం వచ్చేది ఎప్పుడు కాంటాలు పెట్టేది ఎప్పుడో అర్థం కావడంలేదని రైతులుతమ అవేదనవ్యక్తం చేస్తున్నారు. ఎండలు రాక ఇట్లనే మబ్బులు ఉండి చిన్నపాటి వర్షాలు ఇలానే ఉంటే పూర్తిగా దెబ్బతినేది మాత్రం కౌలు రైతులే.





## విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను అందించిన కేటిఆర్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
ఇచ్చిన మాటను నిలెబెట్టుకున్న మంత్రి కేటిఆర్ సెప్టెంబర్ 2022లో బాసర ఆర్జికేయూటీకి విచ్చేసి విద్యార్థులకు చేసిన వాగ్ధానం మేరకు మంత్రి కేటిఆర్ సోమవారం బాసర ట్రిపుల్ ఐటి ఐదవ స్నాతకోత్సవంలో తన సమాచార మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డిలతో కలిసి లాంచనంగా ఇంజనీరింగ్ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు పీ-1, పీ-2 డెస్కటాప్‌లను అందజేశారు. మొత్తం 2,200 ల్యాప్‌లు, 1500 డెస్కటాప్ కంప్యూటర్లను ఇందుకోసం సిద్ధం చేశారు.

## సీపీ రంగనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కెయూ జాక్ విద్యార్థిసంఘాల నేతలు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 12 ప్రభాతవార్త :
వరంగల్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన రంగనాథ్‌ను కేయూ విద్యార్థి సంఘాల జాక్ నేతలు సీపీ కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం హైదరాబాద్ తరహా ఉన్నత చదువులకోసం వరంగల్‌లో చదువుతున్న విద్యార్థులకు రక్షణగా ఉండాలని, విద్యార్థులు ఎక్కువగా ఉండే కాకతీయ ఊనివర్సిటీ నయింనగర్, కెఎంసీ తదితర ప్రాంతాల్లో హాస్టల్స్, విద్యాసంస్థల ప్రాంతాల్లో ఆకతాయిల నుంచి రక్షణ కల్పించి మత్తుపానీయాల అలవాటుకు విద్యార్థులను దూరంగా ఏండేలా ప్రతీ క్యాంపస్‌లో అవగాహన సదస్సులు నిర్వహించేలా చర్యలు చేపట్టా వారి భవిష్యత్‌కు పోలీసులు భాగస్వామ్యం ఉండాలని కోరారు. కార్యక్రమంలో కేయూ జాక్ చైర్మన్ తిరుపతియాదవ్, టీజీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడ రంజిత్‌కుమార్, ఎపీఎస్‌ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మంద నరేష్, బీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొట్ల మనోహర్, కేయూ ఇన్‌చార్జి కల్లపెల్లి ప్రశాంత్, డీఎంఎస్‌ఎ వరంగల్ ఇన్‌చార్జి బొట్ల తేజ, జాక్ నేతలు కాశీ, విజేందర్, వంశీ, అనంత్‌రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## భారీగా భారత ర్రాష సమితిలోకి చేరికలు

### కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
తెలంగాణ రాష్ట్ర సమితి నుంచి భారత రాష్ట్ర సమితి పార్టీగా మారిన నేపథ్యంలో బీఆర్‌ఎస్ పార్టీలోకి చేరికలు భారీగా కొనసాగుతున్నాయి. పాలకుర్తి, నియోజకవర్గం, దేవరుప్పుల మండలం, రాయపర్తి మండలాల్లోని పలువురు కాంగ్రెస్, బిజెపిల కార్యకర్తలు నేడు హన్మకొండ ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. బిఆర్‌ఎస్‌లోకి వస్తున్న కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి మంత్రి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి ఏకైక ధ్యేయంగా పనిచేస్తున్న భారత రాష్ట్ర సమితి పార్టీని మరింత పటిష్టం చేసుకోవాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంలో అందరు భాగస్వామ్యం కావాలని మంత్రి సూచించారు. పార్టీ కార్యకర్తలను అన్ని విధాల కాపాడుకుంటామని హామి ఇచ్చారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

మల్హార్‌రావు, డిసెంబర్ 12, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన బొంతల రాజేలు(40) ఉదయం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన సోమవారం తాడిచర్లలో చోటు చేసుకుంది. కొయ్యూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..తాడిచర్ల గ్రామానికి చెందిన బొంతల రాజేలుకు గత ఆరు సంవత్సరాల క్రితం జరిగిన ఒక యాక్సిడెంట్‌లో గాయపడగా అప్పటి నుండి మతిస్థిఇమితం కోల్పయి ఇంట్లో వస్తువులను తగులబెడుతూ నిత్యం భార్యను కొడుతుండే వాడని, బాధ భరించలేక మృతుని భార్య ఎనిమిది నెలల క్రితం తన ఇద్దరూ కుమారులను తీసుకొని పుట్టింటికి వెళ్లి పోయింది. రాజేలు పూర్తిగా పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తూ సోమవారం ఇంట్లో ఉన్న బట్టలకు నిప్పు పెట్టి ఇంటి వాసానికి ఉరి వుసేకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని భార్య రమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొయ్యూర్ ఎస్‌ఐ తనుగుల సత్యనారాయణ తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

◆ చిట్యాలలో విషాదం ◆ మృతునికి కుటుంబ సభ్యులకు జెడ్పీటీసీ పరామర్శ



**చిట్యాల, డిసెంబర్ 12, ప్రభాతవార్త**
వ్యవసాయ పొలానికి నీరు పెట్టేందుకు స్టార్టర్ ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి మండలకేంద్రానికి చెందిన గోల్కొండ రమేష్ అనే రైతు మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన రైతు గోల్కొండ రమేష్ తన వ్యవసాయ పొలానికి నీరు పట్టేందుకు వెళ్లినట్లు చెప్పారు. విద్యుత్ మోటర్‌ను ఆన్ చేసేందుకు స్టార్టర్‌ను ఆన్ చేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ సంభవించి రమేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు చెప్పారు. రాత్రి పొద్దుపోయే వరకు ఇంటికి రాకపోవడంతో పొలం వద్దకు వెళ్లి చూడగా రమేష్ మృతి చెంది ఉన్నట్లు తెలిపారు. కాగా రమేష్ మృతితో చిట్యాలలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. మృతుడి కుమారుడు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్ఐ కృష్ణ ప్రసాద్ తెలిపారు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ గొర్రె సాగర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, ఎంపిటీసీ కట్కూరి పద్మ నరేందర్, డైరెక్టర్ గంగాధరి స్వప్న రాజులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట నాయకులు పెరుమాండ్ల రవీందర్, గుండా రవీందర్, రమేష్, రాకేష్, రమణాచారి తదితరులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

# బీసీ విద్యార్థి యువజన పోరుయాత్ర పోస్టర్ ఆవిష్కరణ




**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 12 ప్రభాతవార్త :**
హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో బీసీ విద్యార్థి యువజన పోరుయాత్రపోస్టర్‌ను బీసీ విద్యార్థి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్, బీసీ విద్యావంతులు వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజు పాల్గొని మాట్లాడుతూ బీసీలపై రాష్ట్ర ప్రభుత్వం చూపెడుతున్న వివక్షకు వ్యతిరేకంగా బీసీ విద్యార్థి, యువజనసంఘం రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ నాయకత్వంలో ఈనెల 2నుంచి జనవరి 8వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బీసీ విద్యార్థి, యవజనుల పోరయాత్ర కొనసాగుతుందని అన్నారు. అందులో భాగంగా ఈనెల 15న హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆడిటోరియంలో ఉదయం 11గంటలకు బీసీ విద్యార్థి యువజనుల పోరుయాత్ర సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లసంపత్‌కుమార్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కాసగాని అశోక్‌గౌడ్, బీసీ విద్యావంతులు వేదిక ఉమ్మడి జిల్లా డాక్టర్ చిర్ర రాజు, బీసీ సంక్షేమసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లసంపత్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు దాడబోయిన జితేందర్, మదన్, చంద్రబోస్, వడ్లకొండ సాయిచరణ్, సాగర్ ప్రసన్న, సాయిలత, ఎదేవి పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిని సన్మానించిన దొంతి



**నర్సంపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త**
ఇటీవల నర్సంపేట పట్టణ స్నేహనగర్ శాఖ ముదిరాజ్ సంఘం అధ్యక్షడిగా ఎన్నికైన మోటం రవికుమార్‌ను ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఓరుట్ల తిరుపతి, నర్సంపేట, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, ములుకల వినోద సాంబయ్య, నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, మేడపల్లి ఎంపిటిసి సభ్యులు మాలోతు అంజలి మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి



**దుగ్గొండి, డిసెంబర్ 12, ప్రభాతవార్త**
గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలని ప్రాథమిక వైద్యధికారి భరత్‌కుమార్ అన్నారు. మండల ప్రధామిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారన్నారు. జన్మనిచ్చే పాప ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఖర్చులు పెట్టుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గర్భినీ స్త్రీలకు అరటి పండ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పృధ్విరాజ్, సిహెచ్‌ఎన్ మేరి, స్టాఫ్ నర్సు సబిత, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూములను పేదలకు పంపిణి చేయాలి



**చెన్నారావుపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త**
కొంత మంది కబ్జాదారుల చేతుల్లో ఉన్న అసైన్డ్ భూములను ప్రభుత్వం పేదలకు పంపిణి చేయాలని ఎంసిపిఐయు మండల నాయకులు జన్ను రమేష్ అన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ బన్సీలాల్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటికి అమలు చేయడం లేదన్నారు. అర్హులైన వారందరికి స్థలాలతో పాటు డబుల్‌బెడ్‌రూమ్‌లు నిర్మించాల్సిన బాధ్యత ప్రభుత్వానికే ఉంటుందన్నారు. మండలంలో పలు చోట్ల అసైన్డ్ భూములు ఆక్రమణకు గురవుతున్నాయన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే కొత్త రేషన్ కార్డులు మంజూరి చేయాలని గతంలో ఉన్న తప్పిదాలను సరిచేసుకునేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. దీంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన రూపాయలు

# క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

**దుగ్గొండి, డిసెంబర్ 12, ప్రభాతవార్త**
విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో విద్యార్థులకు స్టడీ ల్యాంపును పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులు స్టడీ ల్యాంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య మధ్యాహ్న భోజనం, రవాణా సౌకర్యం, ఉపకార వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగినిప్పుడు స్టడీ ల్యాంపు పెట్టుకొని చదువుకోవాలన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు వచ్చే విధంగా నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు రావుల దేవేందర్, వీరభద్రయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలి



**దుగ్గొండి, డిసెంబర్ 12, ప్రభాతవార్త**
పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ సంపత కుమార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యుడు నాగెల్లి కొమురయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. నిరుపేదలకు నివాస స్థలాలు, పట్టాలు ఇవ్వాలన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రభుత్వ భూములను రక్షించి పేదలకు ఇవ్వాలన్నారు. పేదలకు వేసుకున్న గుడిసె స్థలాలు పట్టాలు ఇవ్వాలని, జీవో 58ని అమలు చేయాలన్నారు. దరణి వెబ్‌సైట్‌లో నెలకొన్న సాంకేతిక సమస్యలను సరిచేసి రైతులందరికి భూములను, రెవిన్యూ రికార్డులలో నమోదు చేయాలన్నారు. వరి ధాన్యాన్ని కొని సకాలంలో డబ్బులు చెల్లించాలన్నారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. అన్ని గ్రామాల్లో దళితులకు దళితబంధు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దానం వెంకటయ్య, ఎల్లబోయిన రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన కేసిఆర్




**నర్సంపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త**
ఎన్నికల హామీలను ముఖ్యమంత్రి కేసిఆర్ తుంగలో తొక్కారని ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన, ధర్నా నిర్వహించి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కేసిఆర్ ప్రభుత్వం నెరవేర్చలేదని ఈ క్రమంలో విపరీతంగా పెరిగిన ధరలు పడిపోయిన పని దినాలతో పేదలు అనేక అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏకకాలంలో రైతులకు రక్షల రూపాయల రుణమాఫీ, అర్హులైన వారందరికి డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు, పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని, జీవో 58 వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు దోచుకునే పద్ధతులను అరికట్టి, జాప్యం లేకుండా రైతుల వరి ధాన్యాన్ని కొని సకాలంలో డబ్బులు చెల్లించాలన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని త్వరితగతిన పంట నష్టపరిహారం చెల్లించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు మోటం సురేష్, బండారి మల్లేష్, కుక్కల యాకయ్య, మేడిద ప్రమీల, స్వరూప, పుట్టపాక సునీత, గడ్డల నిర్మల, బెజ్జంకి అచల, మాదాసి రజిత, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.




## మంచు దుప్పటి

పరకాల- ప్రభాతవార్త



రోజు రోజుకు చలి ప్రభావం విపరీతంగా పెరుగోతంది. ఉదయం వేళలో చలి ప్రభావం చూపడంతో ప్రజలు చలికి గజగజ వణికి పోతున్నారు. సోమవారం ఉదయం ఆరున్నర గంటలకు మంచు కమ్మేయడంతో రోడ్లు, పొలాలు, పరిసరాలు కనిపించలేదు.

# చలి పంజా

**- గతంలో ఎన్నడూ లేని విధంగా పంజా విసురుతున్న చలిపులి**

**- తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు**

పరకాల- ప్రభాతవార్త:

గతంలో ఎన్నడూ లేని విధంగా చలికాలం చలిపంజా విరుతుంది. దీంతో మండల, పట్టణ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చలి తీవ్రత నుండి శరీరాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు స్వెటర్, జాకెట్లు,, ముసుగులను దరిస్తున్నారు. చలి కారణంగా ప్రధాన రహదారులు, వ్యాపారులు, వాణిజ్య సంఘాలు, మార్కెట్లు ఉదయం వేళలో మోసపోతున్నాయి. ఉదయం 8గంటల వరకు మంచు కురవడంతో పాటు చలిగాల్పులు ప్రభావం ఎక్కువ ఉండడంతో ఆ గాలి నుండి శారీరాన్ని కాపాడుకునేందుకు వినియోగించే దుస్తులకు పుస్తుతం మంచి గిరాకి ఉంది. పరకాల మండలంతో పాటు పలు గ్రామాలలో చలి తీవ్రతకు తట్టుకోలేక కొంత మంది ద్విచక్ర వాహనదారులు రాత్రుల్లో తమ ప్రయాణాన్ని రద్దు చేసుకుంటున్నారు. తెల్లవారు జామున ఐదు గంటల నుండి పరిశుభ్రత కార్మికులు, టీ షాప్‌లు,



కూరగాయాలు అమ్మేవారు, పేపర్ బాయ్స్ ఆటో కార్మికులు, టిఫిన్ సెంటర్లు, హోటల్ల వారంతా పనులు నిమ్నంగా అవుతున్నట్టున్నారు. చలి తీవ్రత ఉండడంతో జలుబు, దగ్గు, జ్వరం, తదితర ఆరోగ్య పరమైన సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. వయసు పైబడిన వారు, గర్భిణీలు, చిన్నపిల్లలు రాభోయే చలికాలం మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని గ్రామాలలోని ప్రజలు వ్యవసాయాపు పనులపై ప్రతినిత్యం బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుంది. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమాలు జరుపుకున్నట్లు అయితే ఆరోగ్యపరమైన విషయాల్లో ముందు చూపుతో కాపాడుకోవాలన్నారు.

**మార్కెట్లో ఉన్ని దుస్తులకు గిరాకీ...**

చలి తీవ్రత కారణంగా మార్కెట్లో ఉన్ని దుస్తులకు గిరాకీ పెరిగింది. నిన్న మొన్నటి వరకు ఉన్ని దుస్తులు వ్యాపారులు మందకోడిగా సాగిన ఇప్పుడు కొనుగోలు పెరిగింది. దీంతో ఈ వ్యాపారులు ఈ వ్యాపారం ఊపందుకుంది. స్వేటర్, మంకి క్యాప్, జాకెట్, తలకు ధరించే ఉన్ని దుస్తులు అమ్మకాలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. పట్టణంలో ప్రత్యేక ఉన్ని దుస్తుల ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా చలితో పాటు వర్షానికి కూడా తట్టుకునేలా టూఇన్‌వన్ వంటి రకాలు అందుబాటులో ఉన్నాయి. చిన్నారులను ఆకర్షించే విధంగా పలు రకాల జంతువుల బొమ్మలతో కూడినవి ఉన్నాయని వ్యాపారులు అంటున్నారు. మహిళలు, వృద్దులకు అనుకూలమైన బటన్ టైపుల తదితర రకల వివిధ రంగులతో అమ్మకానికి పెట్టారు. వీటి ధర రూపాయలు 300 నుండి 2500 వరకు నాణ్యత సైజుని బట్టి నిర్ధారించినట్లు వ్యాపారులు చెబుతున్నారు.

## సంక్షేమం లేని కేబినెట్ మీటింగ్!

**జంకుతున్న ఆశావాహులు**

పరకాల- ప్రభాతవార్త

ఈ నెల 10న జరిగిన కేబినెట్ సమావేశంలో పలు సంక్షేమ పథకాల గురించి చర్చించి దిశా దిశా నిర్దేశిస్తామన్నారు. ఆ మీటింగ్ సంక్షేమ పథకాల ఊసే లేకుండా పోయింది. ఒక మంత్రి ఈ విషయమై అడగడానికి ప్రయత్నించగా దాని గురించి తర్వాత మాట్లాడదామని హెచ్చరించడంతో సంక్షేమం కాస్తా క్షామంలో పడింది. పరకాల ప్రాంతం నుంచి పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు అనేక మంది ఉన్నారు. కొత్తగా 57 సంవత్సరాలు నిండిన వారు ఆసరా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకొని సంవత్సరాలు గడుస్తున్న పింఛన్ మంజూరు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం జరిగిన క్యాబినేట్‌లోనైనా మోక్షం కలుగుతోందని ఆశపడిన వారికి నిరాశే ఎదురైందని వాపోతున్నారు. సంక్షేమ బిక్షా అయిన కేబినెట్ మీటింగ్‌లో వస్తుందని ఆశపడిన వారికి చిప్పే మిగిలిందని నిరాశ పరులు ఆందోళన చెందుతున్నారు. ఆ మీటింగ్‌లో కొన్ని అంశాలకే ప్రాధాన్యత నిచ్చి నిరుపేదలకు ఆసరా లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాగా ఉంటే మూడు లక్షలు ఇస్తామని అందుకు నిధులు కేటాయించామని ముందుగా ప్రకటించారని ఆశతో ఉన్నవారికి నిరాశే మిగిలిందని అంటున్నారు. అలాగే 57 సంవత్సరాలు నిండిన వారికి ఆసరా పెన్షన్ అందజేస్తామని అది కూడా మీటింగ్‌లో నిర్ణయిస్తామని ప్రకటించారు. ఏనిమిదేళ్ల పాలనలో నిరుద్యోగ బృతి మాట ఏనడో మరుగున పట్టారని ఇప్పటివరకు దాని ఊసే ఎత్తడం లేదని విమర్శిస్తున్నారు. మాయ మాటలతో జనాలను మోసం చేస్తున్నారని విపక్షాలు విమర్శిస్తున్నాయి.

## ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

పరకాల, డిసెంబర్ 12, ప్రభాతవార్త



మాదిగ స్టేడెంట్ ఫెడరేషన్ పరకాల పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్‌మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. మాదిగ విద్యార్థులు అంఖితభావంతో జాతి భవిష్యత్‌కు పునాదులు వేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెఎస్ఎఫ్ పరకాల పట్టణ అధ్యక్షులుగా బొచ్చు ప్రశాంత్‌మాదిగ, అధికార ప్రతినిధిగా ఒంటేరు వరుణ్, ప్రధాన కార్యదర్శి అజయ్‌మాదిగ, ఉపాధ్యక్షులుగా బొచ్చు నాగరాజు, జోసఫ్, కార్యదర్శిగా ములుగురి భాను, కోకిల తిరుపతి, కోశాధికారి కోయాడ ప్రవీణ్, ప్రచార కార్యదర్శిగా బొచ్చు అంజి, సంయుక్త కార్యదర్శిగా గూడెల్లి రవి, రాకేష్, కార్యవర్గ సభ్యులుగా బొజ్జ వినయ్, లంక దాసరి అరుణ్, ఏకు రవిచందు, ఏకు ప్రణయ్, మాదిగలను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఎంఆర్‌పిఎస్ మండల కన్వీనర్ బొచ్చు మోహన్‌మాదిగ, ఎమ్మెఎస్ఎఫ్ మండల అధ్యక్షులు బొజ్జ హేమంత్, మండల ప్రధాన కార్యదర్శి కోకిల ప్రేమ్, పవన్, ఉదయ్, శివమాదిగలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిజెపిల నుంచి భారత రాష్ట్ర సమితి పార్టీలోకి చేరికలు

రాయపర్తి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సమితి నుంచి భారత రాష్ట్ర సమితి పార్టీగా మారిన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. మండలంలోని కాత్రపల్లి గ్రామానికి గ్రామానికి చెందిన గౌడ సంఘం అధ్యక్షుడు కోలుకొండ రాములు, పెద్దమనుషులు గుండ్లపల్లి కిష్టయ్య, గుండ్లపల్లి యాకయ్య, గుండ్లపల్లి భాస్కర్, గుండ్లపల్లి మధు, గుండ్లపల్లి అశోక్, గుండ్లపల్లి సోమయ్య, గుండ్లపల్లి నారాయణ, ఐలయ్య, యాదగిరి, రాజు, పలువురు కాంగ్రెస్, బిజెపిల కార్యకర్తలు సోమవారం హనుమకొండ ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో రాష్ట్ర పంచాయతీ



గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. బిఆర్ఎస్‌లోకి వస్తున్న కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి మంత్రి ఎర్రబెల్లి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామంలో గౌడ కులం దైవం కాటమయ్య దేవాలయం నిర్మించాలని మంత్రిని కోరగా దేవాలయ నిర్మాణానికి అన్ని విధాల సాయం చేస్తానని మంత్రి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మండల శ్రీధర్, సర్పంచ్ ఎల్లయ్య, గ్రామ కార్యదర్శి అన్వర్, పర్టీ, నాయకులు, యండడి, గుంపావళి, రాంపల్లి, రాజాలు, గుమ్మడి రాజు, శ్రీను, చెనబోయిన యాకయ్య, కత్తి, సోమన్న, గిరుక సురేష్ తదితరులు ఉన్నారు.

## ట్రిబుల్ ఐటి విద్యార్థికి ఆర్థిక సహాయం

రాయపర్తి, డిసెంబర్ 12, ప్రభాతవార్త



మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన ఎనగందుల పాండారి సుజాత దంపతుల మూడో కుమార్తె రాధిక బాసర ట్రిబుల్ ఐటీలో చదువుతు ఆర్ధిక ఇబ్బందులు పడుతుండడంతో బిజెపి శిక్షణ తరగతుల ఇంచార్జి దామోదర్‌రెడ్డి విద్యార్థికి 25వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బిక్షం నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

రాయపర్తి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గుబ్బెడితండాకు చెందిన గుగులోతు చోక్లానాయక్ ఇల్లు ప్రమాదవశాత్తు దగ్ధమైంది దీంతో విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ నర్సయ్యతో పాటు స్థానిక నాయకులు సంఘటన స్థలాన్ని పరిశీలించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. పరామర్శించిన వారిలో స్థానిక ఎంపిటిసి ఐత రాంచందర్, తెరాస గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, తెరాస గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందురామ్‌యాదవ్, గుగులోతు శ్రీను, గుగులోతు భద్రు, గుగులోతు పాండు, యూత్ నాయకులు ఉబ్బని సింహాద్రి ఐత రవి, తదితరులు పాల్గొన్నారు.

## తాడిచర్లకు భూపాలపల్లి డిపో బస్సు సేవలు ప్రారంభం

మల్హర్‌రావు, డిసెంబర్ 12, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్లకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం నుండి ఆర్టీసీ సేవలు సోమవారం నుండి ప్రారంభం అయ్యాయి. మండల ప్రజలు జిల్లాకేంద్రానికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, జిల్లా కేంద్రం నుండి తాడిచర్లకు ఆర్టీసీ బస్సు సేవలు అందించాలని ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు భూపాలపల్లి డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డికి విన్నవించగా స్పందించిన డిఎం బస్సు సౌకర్యం కల్పించేందుకు చొరవ తీసుకున్నారు. ఈసందర్భంగా ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు మాట్లాడుతూ..ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు చొరవ చూపిన భూపాలపల్లి డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల ప్రజలు భూపాలపల్లి ఆర్టీసీ డిపో సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా ప్రతి రోజు ఉదయం భూపాలపల్లి నుండి 8:30నిమిషాలకు బయలు దేరి 10గంటలకు తాడిచర్లకు చేరుకోనుందని అలాగే సాయంత్రం భూపాలపల్లి నుండి 3:30నిమిషాలకు బయలు దేరి 5:00గంటలకు తాడిచర్ల చేరుకుంటుందని తెలిపారు.



# ఇల్లులేని నిరుపేదలకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కిన సీఎం కేసీఆర్

**-టీపీసీసీ సభ్యులు గండ్ర సత్యనారాయణరావు**



శాయంపేట, డిసెంబరు 12 ప్రభాతవార్త : 2014ఎన్నికల ముందు సీఎం కేసీఆర్ ఇల్లులేని నిరుపేదలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శాయంపేట మండలకేంద్రంలో ఇల్లులేని పేద, నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వమే డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్‌చేస్తూ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఒక్కరోజు దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన దీక్షకు ముఖ్య అతిథిగా గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇల్లులేని నిరుపేదలకు ఇచ్చిన హామీని సీఎం కేసీఆర్ తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సీఎం కేసీఆర్ పాలనలో పేదోడికి కనీసం సొంతిళ్లు కూడా కట్టుకునే అదృష్టం లేకుండా పోయిందన్నారు. ఎన్నికల ముందు ఇళ్లనిర్మాణం కొరకు రూ.5లక్షలు ఇస్తానని చెప్పి తీరా ఇప్పుడు కేవలం రూ.3లక్షలు మాత్రమే ఇవ్వడం ఏమిటని ప్రశ్నించఆరు. రాష్ట్రంలోని ఒక్కో నియోజకవర్గంలో కేవలం మూడువేల మందే అర్హులు ఉన్నారా అని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన ప్రతీ ఒక్క ఇల్లు లేని నిరుపేదలకు తక్షణమే ఇంటినిర్మాణం కోసం రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. గడిచిన ఎనిమిదేళ్ల పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద, నిరుపేద ప్రజలను మోసం చేస్తూ వస్తున్నాయని మండిపడ్డాఉ. కాంగ్రెస్‌పార్టీ పోరాడుతూనే ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇల్లులేని పేద, నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లను నిర్మాణం చేసి ఇవ్వాలని, లేని యెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్దఎత్తున కాంగ్రెస్‌పార్టీ నిరసన ప్రదర్శనలు చేపడుతుందని ఈసందర్భంగా హెచ్చరించారు. ఒక్కరోజు నిరసన దీక్షలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, పలు గ్రామాల నాయకులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల పరిధిలోని అన్ని గ్రామాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, యూత్‌కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలి

**- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు**



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
ప్రజవాణిలో వస్తున్న ఫిర్యాదులకు ఎలాంటి కాలయాపన లేకుండా తక్షణమే స్పందించి పరిష్కరించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అన్నారు. సోమవారం ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యల పరిష్కార నిమిత్తం వచ్చిన వినతులను అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌డీవో వాసుచంద్రా, డీఆర్‌డీవో శ్రీనివాస్, డిఆర్‌డివో శ్రీనివాస్‌లు తీసుకొని అట్టి వినతులపై తగు చర్లయు తీసుకోవలసిందిగా ఆయా శాఖల అధికారులు సూచించారు. ఇందులో టూబీహెచ్‌కే నోడల్ 7 ఏసీపీ కాజీపేట-1, ఏడీ మైన్స్, జియాలజీ- 1, ఎండోమెంట్-3, పురపాలక శాఖ-6, ప్రొహిమిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసు-3, డీపీఆర్వో ఆఫీసు-1, డీఆర్వో ఆఫీసు-2, ఎస్సీ కార్పొరేన్-2, ఆర్సీవో రెసిడెన్షియల్ స్కూల్ - 1, ఎంజీఎం-8, ఆర్ఈహెచ్ డబ్ల్యూజీఎస్-2, రెవిన్యూ శాఖ- 26, కలెక్టర్ సీ సెక్షన్- 4, డీ- సెక్షన్- 12, ఎఫ్ సెక్షన్-2 తదితర శాఖలకు సంబింధించి మొత్తం 83 దరఖాస్తులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



ప్రత్యూష చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ సామల సరోజని దేవి కొడుకు వివాహ విందు సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హైదరాబాద్ మణికొండలోని వారి నివాసానికి వెళ్లి నూతన వదూవరులను ఆశీర్వదించారు.

# సీపీని కలిసిన కేయూ జాక్ విద్యార్థి నేతలు



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
ఇటీవల వరంగల్ సిపి కమీషనరేట్ ఆఫ్ పోలీసుగా బాధ్యతలు స్వీకరించిన సీపీ రంగనాథ్‌ని కేయూ విద్యార్థి సంఘాల జాక్ నేతలు సీపీ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం హైదరాబాద్ తరహా ఉన్నత చదువుల కోసం వరంగల్‌లో చదువుతున్న విద్యార్థులకు రక్షణగా ఉండాలి విద్యార్థులు ఎక్కువగా ఉండే కాకతీయ యూనివర్సిటి నహీంనగర్ కేఎంసి తదితర ప్రాంతాల్లో హాస్టల్లో విద్యాసంస్థల ప్రాంతాల్లో ఆకతాయిల నుండి రక్షణ కల్పించి మత్తు పానియాలు అలవాటు విద్యార్థులను దూరంగా ఉండేలా ప్రతి క్యాంపులో అవగాహన సదస్సులు నిర్వహించేలా చర్యలు చేపట్టి వారి అవగాహన సదస్సులు నిర్వహించేలా చర్యలు చేపట్టి వారి బంగారు భవిష్యత్తుకి పోలీసులు భాగస్వామ్యం ఉండాలని కోరారు.

# కైలాష్ సత్యర్థి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలి

**- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
ఈ నెల 18, 19, 20 వ తేదిలలో నోబెల్ అవార్డు గ్రహిత కైలాస్ సత్యర్థి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ మినీ కాన్ఫరెన్స్ హాల్లో హనుమకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు కూడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డా.గోపి , మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్యతో కలిసి నోబెల్ శాంతి బహుమతి అవార్డు గ్రహిత కైలాస్ సత్యర్థి హన్మకొండ పర్యటన నేపథ్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్‌గాంధీహనుమంతు మాట్లాడుతూ ఈ నెల 18, 19, 20 తేదిల పర్యటన భాగంగా ఈ నెల 18న ఆదాలత్ కోర్టు సందర్శన, 19న హన్మకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదనాంలో, భారీ బహిరంగ సభ 50వేల మంది పాఠశాల విద్యార్థులు హాజరు అవుతారని అన్నారు. హన్మకొండలో వరంగల్ జిల్లాల నుంచి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన 8, 9, 10 తరగతులు విద్యార్థులు హాజరయ్యే విధంగా చూడాలని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందో బస్తు చర్యలు చేపట్టాలన్నారు.

# ఎస్ఎఫ్ఐ 17వజాతీయ మహాసభలకు కేయూ కార్యదర్శి ఎంపిక



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 12 ప్రభాతవార్త :
ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్శిటీ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం ఏర్పాటు చేశారు. ఈనెల 13నుంచి 16వ తేదీ వరకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్శిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహాసభలకు ఎస్ఎఫ్ఐ కేయూ కార్యదర్శి మూల వేణు ప్రత్యేక ప్రతినిధిగా ఎంపికయ్యారని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ కేయూ కార్యదర్శి మూల వేణు మాట్లాడుతూ ఉద్యమాల పురిటిగడ్డ అయిన తెలంగాణ గడ్డమీద ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహాసభలు జరుగుతున్నందున గర్వంగా ఉందని అన్నారు. మూడురోజుల పాటు జరిగే ఈ మహాసభలలో విద్యార్థుల సమస్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలను చర్చించనున్నారన్నారు. భవిష్యత్ విద్యార్థి ఉద్యమాలకు ఈ మహాసభలో నాంది అవుతాయని వారు ధీమా వ్యక్తంచేశారు.




# బీసీ విద్యార్థి యువజన పోరుయాత్ర పోస్టర్ విడుదల



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నందు బీసీ విద్యార్థి యువజన పోరుయాత్ర పోస్టర్‌ను బీసీ విద్యార్థి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్, బీసీ విద్యావంతులు వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ డా.చీర రాజు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి స్కాలర్షిప్ పెండింగ్‌లో ఉంచి, రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని రాష్ట్రంలో చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో అనేక మంది నిరుద్యోగ యువత వలస కూలీలుగా మారుతున్నారని వాపోయారు. బీసీలపైన రాష్ట్ర ప్రభుత్వం చూపెడుతున్న వివక్షతకు వ్యతిరేకంగా బీసీ, విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ నాయకత్వంలో డిసెంబర్ 2వ తేది నుండి జనవరి 8వ తేది వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బీసీ విద్యార్థి యువజనుల పోరు యాత్ర కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్‌కుమార్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కానాని అశోక్‌గౌడ్, బీసీ విద్యావంతులు వేదిక ఉమ్మడి జిల్లా డాక్టర్ చీర రాజుగౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్, ఆర్ట్స్ సైన్స్ కాలేజీ బీసీ విద్యార్థి సంఘం నాయకులు దాడబోయిన జితేందర్, మదన్, చంద్రబోస్, వడ్లకొండ సాయిచరణ్, సాగర్, ప్రసన్న, సాయిలత, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎన్‌కే-02 రైటప్: పుష్పగుచ్చం అందిస్తున్న దృశ్యం



# సామాజిక బాధ్యతను కలిగి ఉండాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
విద్యార్థులు యువత ఉన్నత విద్యావంతులు సామాజిక బాధ్యతను ఉండాలని కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకలపతి ప్రొఫేసర్ ఎన్.లింగమూర్తి అభిప్రాయపడినారు. కాకతీయ విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగం పూర్వ విద్యార్థుల ఆత్మయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫేసర్ లింగమూర్తి మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు తమ జీవితాలలో స్థిరపడటమే కాదు సామాజిక బాధ్యతతో పని చేసినప్పుడే మెరుగైన సమాజ నిర్మాణం జరుగుతుందని అభిప్రాయపడినారు. ఈ కార్యక్రమంలో కూరపాటి వెంకట్‌నారాయణ, ప్రొఫేసర్ గుజ్జుల రాజయ్య, ప్రొఫేసర్ సదానందం, ప్రొఫేసర్ గడ్డం భాస్కర్, ప్రొఫేసర్ సుదర్శన్ పాల్గొన్నరు.

# నర్సరీని ప్రారంభించిన శాయంపేట సర్పంచ్ కందగట్ల రవి

శాయంపేట, డిసెంబరు 12 ప్రభాతవార్త :
మండలకేంద్రంలో రైతువేదిక పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పదివేల మొక్కల పెంపకం నర్సరీని శాయంపేట సర్పంచ్ కందగట్ల రవి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఆరెపల్లి గ్రామంలో నర్సరీ ఉండేదని దాని వలన ప్రజలు

# నర్సంపేట వార్త

# సమాచార దరఖాస్తుపై పూర్తి వివరణ

చెన్నారావుపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త

సమాచార హక్కు దరఖాస్తుపై అధికారులు మరోసారి పూర్తి వివరణ అందించారు. మండలలోని లింగగిరి గ్రామపంచాయతీకి సంబందించిన 2019-22 వరకు ఆదాయ వ్యయాలు, హరితహారం, వీది దీపాల ఏర్పాటు, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణం, ఆడిట్ రిపోర్టులు ఇతర ఖర్చులు వంటి 8 అంశాలపైన ఇదే గ్రామానికి చెందిన సాదబోయిన రాజు అక్టోబర్ 14న సమాచార హక్కు చట్టం ద్వారా ఫిర్యాదు చేశారు. దీనిపై స్థానిక గ్రామపంచాయతీ నవంబర్ 14న తగు సమాచారాన్ని అందించారు. ఇట్టి నివేదికపై అనుమానాలు ఉన్నాయంటూ తమకు పూర్తి స్థాయిలో వివరాలు కావాలంటూ అతను మరోసారి నవంబర్ 25న మండల పరిషత్ కార్యాలయాన్ని సంప్రదించారు. సదరు ఇచ్చిన వ్యక్తి ఫిర్యాదు మేరకు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మరోసారి ఇందుకు సంబందించిన వివరాలపై ఆరా తీశారు. ఇంచార్జి ఎంపిడివో ప్రకాష్, సూపరిండెంట్ దయాకర్, పంచాయతీ కార్యదర్శి అశోక్, కారోబార్ సమోంలో దరఖాస్తు దారుడితో తగు వివరాలు చూపించారు. దరఖాస్తులు పేర్కొన్న అంశాలన్నింటికి సంబంది ంచిన పూర్తి ఆధారాల సమాచా రాన్ని అందివ్వడమే కాకుండా వాటిపై అధికారులు సమగ్రంగా వివరించారు.



# రాక్షస పాలన కొనసాగిస్తున్న కేసిఆర్

నల్లబెల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

రైతుప్రభుత్వం అంటూనే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ రాక్షస పాలన కొనసాగిస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడిచిపోవడంతో ఆ ధాన్యాన్ని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం సమస్యలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. గతంలో కురిసిన వడగండ్ల వాన వల్ల అన్నదాతలకు అపార నష్టం వాటిల్లితే నష్టపోయిన పంటలను రాష్ట్ర మంత్రి వర్గం స్థానిక శాసన సభ్యుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి సందర్శించి పరిహారం అందిస్తామని రైతులను మభ్యపెడుతూ కాలయాపన చేశారే తప్పా రైతులకు పంట నష్టం డబ్బులు అందించలేదని ఆయన దుయ్యబట్టారు. ఇదిలా ఉండగా శని, ఆదివారాలలో కురిసిన వర్షాలకు అన్నదాతలు పండించిన వరి ధాన్యం తడిచిందని ఆ ధాన్యాన్ని ఎలాంటి శరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వరి ధాన్యం కోసి 45 రోజులు అవుతున్నప్పటికి ఆరబోసిన ధాన్యాన్ని ఇప్పటి వరకు ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి కొనుగోలు చేయాలని లేని పక్షంలో రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, మాలోతు చరణ్‌సింగ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అద్యక్షుడు పురుషోత్తమ సురేష్, మేడపల్లి ఎంపిటిసి అంజలి మోహన్, ఉపాధ్యక్షుడు పెంతల కొమురారెడ్డి, ఇస్తారి శేఖర్‌గౌడ్, బావ్‌సింగ్, ఉపేందర్‌రెడ్డి, సుధాకర్, బత్తిని మల్లయ్య, రాజ సమ్మయ్య, రాములు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి



నల్లబెల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

ప్రభుత్వ భూములను రక్షించి నిరుపేదలకు పంచాలని ఎంసిపిఐయు మండల కార్యదర్శి దామ సాంబయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ దూలం మంజులకు సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం మండల సహాయ కార్యదర్శి మార్త నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సాంబయ్య మాట్లాడుతూ మండలంలోని పేద, మధ్యతరగతి ప్రజానీకం కనీస సౌకర్యాలు లేక ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రభుత్వం ప్రజలకు ఆశాజనకమైన హామీలు ఇచ్చిందని ఆ హామీలు సంవత్సరాలు గడుస్తున్నా అమలు కావడం లేదని ఆయన దుయ్యబట్టారు. ప్రభుత్వ భూములను రక్షించి పేదలకు పంచడంతో పాటు దరణి వెబ్‌సైట్‌లో నెలకొన్న సాంకేతిక సమస్యలను సరిచేసి రైతులందరికి రెవిన్యూ రికార్డులో భూములు నమోదు చేయాలన్నారు. పేదలు వేసుకున్న గుడిసె స్థలాలకు పట్టాలు ఇవ్వాలని దీని కోసం 58వ జీవోను అమలు చేసి అర్హులైన పేదలందరికి డబుల్ బెడ్‌రూం నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, పరికి కోర్నెల్, సాంబయ్య, సారయ్య, రాజు, రాంబాబు, మొగిళి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి రైస్ మిల్లర్ల దోపిడిని అరికట్టాలి




నర్సంపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త

ఐకేపి, రైస్‌మిల్లర్ల దోపిడిని అరికట్టాలని గోనె సంచులు పట్టాలను రైతంగానికి వెంటనే అందించాలని సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి అనేక రకాల పెట్టుబడులు పెట్టి రైతులు పంట తీస్తే మార్కెట్లో రైతులకు నిరాశ నిస్పృహలే ఎదురవుతూ దోపిడికి గురి అవుతున్నాడని రైతాంగం పట్ల మార్కెట్లో జరుగుతున్న దోపిడి అంతా కాదని రైతు నిత్యం మోసాలకు గురవుతున్నాడని దేశానికి అన్నం పెట్టే రైతు నేడు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్న స్థితి నేడు దేశంలో రాష్ట్రంలో ఉందని మధ్య దళారులు రైతులు అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని కోట్లాది రూపాయలను లాభాలుగా గడిస్తూ విలాసవంతమైన జీవితాలను గడుపుతున్నారని రైతాంగం పట్ల జరుగుతున్న దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు సీపీఐఎంఎల్ న్యూడెమాక్రసీ అఖిలభారత రైతుకులీ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు భోగి సారంగపాణి, డివిజన్ నాయకులు భద్రాజ వీరస్వామి, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దాసరి సురేష్, ఉపాధ్యక్షులు సుమన్, కోశాధికారి ఆకుల వెంకటస్వామి పాల్గొన్నారు.

# ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయాలి



నల్లబెల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ 2018 ఎన్నికల మ్యానిఫెస్టోలో హామి ఇచ్చిన ఒక లక్ష రూపాయల రైతు రుణమాఫీ ఎలాంటి ఆంక్షలు లేకుండా మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్ దూలం మంజులకు బిజెపి కిసాన్‌మోర్చా మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ శాఖ మండల అధ్యక్షుడు బచ్చు వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ కేంద్ర ప్రబుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన తెలంగాణలో అమలు చేయకపోవడం వలన అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రైతులకు ఉపయోగపడే ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తనవంతు ప్రీమియాన్ని చెల్లించి ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్రం మద్దతు ధర ఇచ్చి సహకరిస్తున్నా నేటి వరకు పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చూస్తూ రైతులను ఇబ్బందికి గురి చేస్తుందని ఆయన దుయ్యబట్టారు. కొనుగోలు కేంద్రాలలో హమాలీల పైసలు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నా రైతుల వద్ద వసూలు చేయడం బాదాకరమన్నారు. తరుగు తాలు పేరుతో నిబంధనలకు విరుద్దంగా రైతులు అమ్మిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో రైతులు పూర్తిగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడు వేముల రాజు, మామిండ్ల ఐలయ్య, లక్ష్మణస్వామి, రవి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి



నర్సంపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త

వికలాంగుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆబోతు రాజుయాదవ్ అన్నారు. సోమవారం అందుకు సంబందించిన వినతిపత్రాన్ని ఆర్డీవోకి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలాంగుల సంక్షేమం సంఘం డివిజన్లట్ల నియోజకవర్గ వ్యాప్తంగా 12000 మంది వికలాంగులు ఉండగా ప్రతి మండలంలో మూడువేల పైచిలుకు వికలాంగులున్న ఉన్నందున మా యొక్క న్యాయమైన సమస్యల కోసం కోరికలు ప్రబుత్వం దృష్టికి తీసుకెళ్లి మాకు న్యాయం చేయాలని స్థానిక ఆర్డీవోని కోరుతూ డిమాండ్స్ మాకు ప్రబుత్వం ద్వారా ఇచ్చే 3016 పెన్షన్ నిత్యవసర ధరల పెంపు వలన ఆర్ధిక ఇబ్బందులపై రూ. 6016 పెంచాలని ప్రతి కుటుంబానికి ఉచిత కరెంటు ఇంటి పన్ను నల్లా పన్ను మినహాయింపు చేయాలని, స్వయం ఉపాధి కోసం చిరు వ్యాపారులకై బ్యాంకు నిబంధనలకు ఇబ్బంది పడుతున్న వికలాంగుల ప్రతి కుటుంబానికి దళిత బందు రూపంలో వికలాంగుల బందు ద్వారా పది లక్షలు కల్పించి, ఆరోగ్య, సమస్యలకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, రేషన్ బియ్యం 25 కేజీలు అందించాలని, ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్‌రూమ్ మంజూరి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాల్నె సుభాష్, పట్టణ కన్వీనర్ జనగాం లక్ష్మయ్య, మండల నాయకులు కొంగ మురళి, ఖానాపురం మండల కన్వీనర్ కొంగంటి ప్రభాకర్‌రావు, ఖానాపురం మండల అధ్యక్షులు గడ్డల జగన్‌యాదవ్, సోనాల రంజిత్, దండు వెంకన్న, మంద మధు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పీఆర్టీయుటీఎస్ లక్ష్యం

**పీఆర్టీయుటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మానేశ్వర్ రావు**

*వెంకటాపురం, డిసెంబర్, ప్రభాతవార్త :*

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పీఆర్టీయుటీఎస్ లక్ష్యమని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పాయం మానేశ్వర్ రావు అఆన్నారు. వెంకటాపురం మండల అధ్యక్షులు బొల్లె శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం అత్యవసర సమావేశం నిర్వహించనైనది, ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా పాయం మానేశ్వర్ హాజరై మాట్లాడారు. 317 జీవో బదిలీ పై వచ్చిన ఉపాధ్యాయుల సమస్యలు, స్పౌజ్ సమస్యలపై సుధీర్ఘంగా ప్రసంగించడం జరిగింది. ప్రమోషన్‌లు, బదిలీలపై రాష్ట్ర సంఘం సహాయ సహకారాలతో బదిలీలు చేపట్టే విధంగా కృషి చేస్తామని అన్నారు. జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వేం యాకుబ్ రెడ్డి, వాజేడు మండల అధ్యక్షులు బానోతు బాలాజీ, ములుగు మండల అధ్యక్షులు కంచు ప్రభాకర్, వెంకటాపూర్ మండల అధ్యక్షులు కోకి ల శ్రీరంగం, ఉపాధ్యాయులు పాయం నాగేశ్వర్ రావు, ఇరుప రాజేశ్వర్ రావు, సందీప్, బాలాజీ, రమేశ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద ఆడపడుచులకు ఆసరాగా కళ్యాణిలక్ష్మీ

**ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్**

*ములుగు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేద ఆడపడుచుల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా అందజేస్తున్న చెక్కులు ఆడప్లిలలకు వరమని ఎంపీటీసీల ఫోరం ములుగు జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్ అన్నారు. ములుగు మండలం మదనపల్లి గ్రామానికి చెందిన పైడిపల్లి అఖిల, అనూష ఇద్దరు లబ్ధిదారులకు రెండు లక్షల విలువైన చెక్కులను ములుగు మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామితో కలిసి ఆయన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా పోరిక విజయ రాం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ముఖ్యమంత్రి కేసిఆర్ ములుగు మండల పర్యటనకు వచ్చినప్పుడు రేపు పెళ్లి అనగా భాగ్యతండాలో గిరిజన బిడ్డ ఇల్లు కాలిపోయి, డబ్బులు, బంగారం విలువైన వస్తువులు కాలిపోయిన విషయం తెలుసుకున్న కేసిఆర్ రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన తరువాత సిఎం కేసిఆర్ కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లాంటి పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల విఆర్వోలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



## ఏటూర్‌నాగారం మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

**వినతిపత్రం అందజేసి మాజీ ఎంపిపీ జాడి రామరాజు నేత**

*ఏటూర్‌నాగారం, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*

ఏ టూర్‌నాగారం మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కోరుతూ సోమవారం బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ, దళిత రత్న, డా. జాడి రామరాజు నేత అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామరాజు నేత మాట్లాడుతూ ఏటూర్‌నాగారం, మంగపేట, తాడ్వాయి, వెంకటాపూర్ వాజేడు మండలాలను కలిపి ఏటూర్‌నాగారాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తే ఏజెన్సీ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. రెవెన్యూ చట్టం ప్రకారం ములుగు రెవెన్యూ డివిజన్ ఏటూర్‌నాగారానికి 65 నుంచి 70 కి. మీ పరిధి ఉన్నందున రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించేందుకు ఆస్కారం ఉంటుందని తెలిపారు. అలాగే రాజుపేట, ఆలుబాక, పేరూరు, మల్లంపల్లి, లక్ష్మీదేవిపేట గ్రామాలను మండలాలుగా ప్రకటించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గండేపల్లి సత్యం, భూక్యా రాజు నాయక్, సిరి కొండ బలరామ్, నగరపు రమేష్, కొత్తపల్లి సురేందర్, దొంతి రాకేష్‌రెడ్డి, ఇమ్మడి రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## గిరి దర్బార్‌లో గిరిజనుల వినతులు

*ఏటూర్‌నాగారం, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*

స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన గిరిజన దర్బార్‌లో పలు వినతులను పరిష్కారం చేయాలని కోరుతూ పీవో అంకిత్‌కు వినతిప త్రాలు అందజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి రాష్ట్ర గిరిజన సంక్షేమ హాస్టల్స్ మరియు ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న అర్హులైన డైలీవైజ్ వర్కర్లందరినీ క్రమబద్ధీకరించాలని, టైమింగ్ స్కేల్ ఇస్తూ 30 శాతం పీఆర్‌ఏసీ కలపాలని, ప్రతి నెల 5వ తేదీ జీతాలు ఇప్పించాలని కోరారు. ఔట్ సోర్సింగ్ విధానాన్ని వర్తింపజేయాలని పలు కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను తెలంగాణ ట్రైబల్ స్కూల్స్ అండ్ హాస్టల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీఓకు వినితిపత్రం అందజేశారు. అలాగే మంగపేట మండలంలోని శనగకుంట గ్రామం నందు సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని, అలాగే దామరవంచ గురుకుల పాఠశాలలో పీడీగా ఉన్న ఔట్ సోర్సింగ్ విధానంలో నియమించాలని కోరుతూ గూడూరు మండలం, మట్వాడ గ్రామానికి చెందిన ప్రేమ్ కుమార్ వినతిపత్రం అందజేశారు. అనంతరం పీఓ అంకిత్ మాట్లాడుతూ గిరిజనుల వినతులను సకాలంలో పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, ఐటీడీఏ వివిధ శాఖల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.



## ఇద్దరి అంధులకు చూపులు ప్రసాదించిన నేత్రదాత వీరవేణి రాయలింగం

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలం నాంసానిపల్లి గ్రామానికి చెందిన వీరవేని రాయలింగం మరణించగా సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారికి తెలుపగా వారి ఆధ్వర్యంలో వాసన్ ఐ బ్యాంక్ కిరణ్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఐ బ్యాంక్‌కు పంపారు. ఈ నేత్ర సేకరణ కార్యక్రమానికి సహకరించిన ఎంపిపి కునారపు రేణుకాదేవి, నాయకులు ఒజ్జ శ్రీనివాస్, డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు కార్యక్రమంలో పాల్గొని నేత్రదాతకు జోహార్లు అర్పించి, కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపా ారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య లక్ష్మి, కుమారులు రమేష్, సురేష్, భీష్మాచారి, కిరణ్, రేణుకాదేవి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లుకు సదాశ య ఫౌండేషన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి అభినందనలు తెలిపారు.



# ములుగు వార్త

## వరంగల్ కటెక్టరేట్ ముట్టడికి పిలుపునిచ్చిన బిజెవైఎం

*వరంగల ప్రభాతవార్త డిసెంబర్12:*

వరంగల్ జిల్లా బిజెవైఎం ఆద్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేయాలని నిరుద్యోగుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యంతో అన్యాయం జరుగుతుందని బిజెవైఎం జల్లా అధ్యక్షుడు గోదాసి చిన్నా అన్నారు. ఈ సంధర్బంగా జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల నుంచి ఎలాంటి తప్పుడు సంకేతాలు రాకుండా కపట పన్నాగం చేస్తుందని ఎన్నికల సమయం దగ్గం పడుతున్న కారణం చేత నిరుద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వ కపట ప్రేమని కురిపిస్తుందని అన్నారు. ఈ భర్తీలతో నిరుద్యోగులకు ఎంత వరకు న్యాయం చేస్తదనే కోనంలో కాకుండా వెంటనే నోటిఫికేషన్లు జారీ చేయాలనే డిమాండ్‌తో నేటి ఉదయం కలెక్టరేట్ ముట్టడికి బిజెవైఎం నాయకులు కార్యకర్తలు సిద్దంగా ఉండాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చెపిపన విధంగా నిరుద్యోగులకు భ్రుతి చెల్లించాలని టేకుంటే బిజెవైఎం ఆద్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాష్ సూచన మేరకు ఈ కార్యమ్రం నిర్వహిస్తున్నట్లు ఈ సంధర్బంగా ఆచన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అదాకార ప్రతినిది బండి సాంబయ్య యాదవ్, బిజెవైఎం జిల్లా, డిబిజన్ మండల అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన జెడ్పీ చైర్‌ఫర్సన్

**-బెగులూర్ బోనాల వేడుకల్లో పాల్గొన్న చైర్‌ఫర్సన్‌లు**

*మహదేవపూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండలంలో పలు కార్యక్రమాలల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్, మంథని మున్సిపల్ చైర్‌షర్సన్‌లు పాల్గొన్నారు. మండలకేంద్రంలో తడకల శ్రీనివాస్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రాజరాజేశ్వరి సూపర్ మార్కెట్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్, మంథని మున్సిపల్ చైర్‌షర్సన్‌లు ప్రారంభించారు. అలాగే మండలంలోని బెగులూర్‌లో శ్రీ మల్లిఖార్జున స్వామి జాతరలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి రాణిబాయి, పిఏసిఎస్ చైర్మన్ సల్ల తిరుపతయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మహదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, మహదేవపూర్ ఎంపిటీసీ-3 సల్ల రమాదేవి, బెగులూర్ ఎంపిటీసీ చల్ల సద్మా, బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా ఇంచార్జ కేదారి గీత, సూరారం సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు యండి.అలీమ్ ఖాన్, ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్, టౌన్ ప్రసిడెంట్ రాకేష్, మండల నాయకులు అంకారి ప్రకాష్, సుంకే మధు, ఓదేలు, మహిళ అధ్యక్షురాలు స్వప్న, నాయకులు బాపురావు, శేఖర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# సామాన్య పౌరునిగా వైద్యసేవలకోసం పోన్‌కాల్‌చేసిన కలెక్టర్..!



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా జిల్లా పాలనాధికారి సిహెచ్.శివలింగయ్య సమీక్ష నిర్వహిస్తున్న క్రమంలో వైద్య ఆరోగ్య శాఖ, ఎంసీహెచ్‌లో అందుతున్న సేవల గురించి డాక్టర్ సుగుణాకర్ రాజును అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా సామాన్య పౌరునిగా జిల్లా కలెక్టర్ హెల్ప్‌లైన్ డెస్క్‌కు ఫోన్ చేయగా సిబ్బంది స్పందించారు. ఈసందర్భంగా వైద్యసేవల కోసం పేషెంట్‌ను తీసుకుని ఆస్పత్రికి వస్తున్నాము మాకు సేవలు అందిస్తారా అని అడగగా సిబ్బంది తీసుకుని రావాలని, వైద్యసేవలు అందించేందుకు 24గంటలు షిఫ్టుల వారీగా డాక్టర్లు, సిబ్బంది అందు బాటులో ఉన్నారని హెల్ప్‌డెస్క్ సిబ్బంది సమాధానం ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ శివలింగయ్య డాక్టర్ సుగుణాకర్‌రాజుతో మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు చలికాలంలో మరింత సేవలు అందించాలని, వారికి కావాల్సిన సౌకర్యాలు అన్ని కల్పించాలన్నారు. తాగునీరు, మరుగు దొడ్లు, ఆస్పత్రి ఆవరణంలో పరిశుభ్రత పాటించాలని సీసీ కెమెరాలు నిరంతరం పనిచేయాలని, సెక్యూరిటీ సిబ్బంది నిత్యం ప్రజలకు అందు బాటులో ఉండి సేవలు అందించాలని అన్నారు. చలికాలం దృష్ట్యా హీటర్లు, గీజర్స్ ఏర్పాటు చేయాలని ఆస్పత్రిలో గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు వివిధ అనారోగ్యసమస్యలపై వచ్చే రోగులకు, అందించే సేవలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నిచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ఎన్సీయూ, మొదటిస్థానం, సహజ కాన్పులలో రెండవస్థానం, వైద్యసేవలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆస్పత్రి సూపరింటెండెంట్ సుగుణాకర్‌రాజు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# విద్యార్థులు సాంస్కృతిక, సాంప్రదాయ కళల్లో నైపుణ్యం సాధించాలి

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జాతీయస్థాయి కళా ఉత్సవ్‌కు ఎంపికైన విద్యార్థులకు సన్మాన కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించారు. పాఠశాలస్థాయి నుంచి విద్యార్థులు భారతీయ సంస్కృతి, సాంప్రదాయ కళాల్లో నైపుణ్యాలను పెంచుకోవాలని జిల్లా పాలనాధికారి సిహెచ్.శివలింగయ్య అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలలో ప్రథమస్థానంలో నిలిచి జాతీయస్థాయికి తెలంగాణ రాష్ట్రం తరుపున ప్రాతినిథ్యం వహించబోతున్న మన జిల్లా విద్యార్థులను ఆయన అభినందించారు. గతనెలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన 19మంది విద్యార్థులు ఈనెల 6,7తేదీలలో శిల్పారామం హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో పాల్గొన్నారు. వివిధ కళారూపాల్లో వారి నైపుణానయలను ప్రదర్శించారు. ఈ పోటీలలో ఏకపాత్రాభినయంలో టీఎస్ఎంఎస్ జఫర్‌గడ్ విద్యార్థిని కె.ప్రసన్న, జానపదం సెంట్ ఆల్ఫోన్స్ రఘునాథపల్లి విద్యార్థిని రిచిత, రాష్ట్రాయి ప్రథమస్థానంలో నిలిచి జనవరి 2023 మూడవ తేదీ నుంచి ఐదవ తేదీ వరకు ఒరిస్సా రాజధాని భువనేశ్వర్‌లో జరిగే జాతీయస్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో పాల్గొననున్నారని తెలిపారు. ఇతర విభాగాలలో ఏకపాత్రాభినయం భాను, రాఘవ, స్నేహ, చరణ్ గెలుపొందిన పిల్లలను ఆయన అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలో జనగామ జిల్లా కీర్తి ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఉన్న కళానైపుణ్యాలను ప్రోత్సహించి వారి ప్రతిభ పాటాలను వెలికి తీయాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఆర్డీవో సిహెచ్.మధుమోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, ఏఎంవో బి.శ్రీనివాస్, ఎ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
శాఖల వారీగా గతంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారుల సమక్షంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో వచినచన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కోరారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూశాఖ 38, డీఆర్డఈవో 5, మున్సిపల్ జనగామ 3, పోలీస్ 4, ఎస్సీకార్పోరేషన్ 2, ఇరిగేషన్ 1, డీపీఆర్వో 1, డీఏవో 1, బీసీవెల్ఫేర్ 1, మొత్తం కలిపి 61దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం శాఖల వారీగా గతంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తు వివరాలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని, వారికి సమాధానాలు పంపాలన్నారు. ప్రజావాణికి ప్రతిశాఖ జిల్లా అధికారి తప్పనిసరిగా సమయాభావం పాటించి హాజరుకావాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్నప్రజలు ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి ద్వారా వారి సమస్యలు పరిష్కారం కోసం ఆర్జీలు చేసుకోవచ్చని, ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలందరు ఉపయోగించుకోవాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ డీవిజనల్ అధికారులు మధుమోహన్, కృష్ణవేని, డీఆర్‌డీవో జి.రాంరెడ్డి, ఎస్‌డీసీ రాధిక, సీపీవో ఇస్మాయిల్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలనాధికారి

# జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థినికి సన్మానం



**రఘునాథపల్లి, డిసెంబరు12 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో ఈనెల 7,8న హైదరాబాద్ ఆడిటోరియం లో జరిగిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్-2022 పోటీల్లో జనగామ జిల్లా తరుపున ఎన్.రిచిత(జానపద నృత్యం) విభాగంలో పాల్గొని రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈసందర్భంగా సోమవారం మండలంలోని సెయింట్ ఆల్ఫోన్స్ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థిని ఎన్.రిచితను జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య, డీఈవో రాము, రఘునాథపల్లి మండల నోడల్ అధికారి రఘునందన్‌రెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు. జనవరి మూడవ తేదీనుంచి (భువనేశ్వర్) ఒడిస్సా రాష్ట్రంలోజరుగు జాతీయస్థాయి పోటీల్లోనైతం అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మొదటిస్థానంలో నిలవాలని నోడల్ ఆఫీసర్ ఆకాంక్షించారు. సెయింట్‌ఆల్ఫోన్స్ కరస్పాండెంట్ సురేఖ, యంఐఎస్ కోఆర్డినేటర్ సమ్మయ్య, సీఆర్‌పీ శ్రీనివాస్, పాల్గొన్నారు.

# టిపిసిసి అదికార ప్రతినిది పదవికి

**ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్**



తెలంగాణ కాంగ్రెస్‌లో ముఖ్యనేతగా ఉండటమే గాక కాంగ్రెస్ పార్టీ వాయిస్‌ను ప్రజల్లోకితీసుకుని పోవడంలో కీలకంగా ఉన్న బెల్లయ్య నాయక్‌కు కొత్తకమిటిలో చోటు లబించక పోవడం అశ్చర్య కలిగించింది. బెల్లయ్యనాయక్ తెలంగాణ ఉద్యమంలో ముందుడి పోరాడి తెలంగాణ సాదనలో ముఖ్యభూమిక పోషించిన విషయం విదితమే . ప్రతివిషయంపై పూర్తిఅవగహన ఉండటమేగాక ఇతరపార్టీ నేతలను తన వాదనలతో ముప్పుతిప్పలు పెట్టె వాగ్దాటి ఉన్న నేత ఏవిదంగా చూసినా తెలంగాణలో బెల్లయ్యసేవలు కీలకం కాని ఏమి జరిగిందో తెలియదు గాని అదిష్టానం కొత్తకమిటో చోటు కల్పించక పోవడంతో అసంతృప్తి చెందిన బెల్లయ్య నాయక్ రాష్ట్ర టిపిసిసి అదికార ప్రతినిదికి రాజీనామాచేసి అ లేఖను సోమవారం టిపిసిసి అద్యక్షుడు రేవంత్‌రెడ్డికి పంపారు.బెల్లయ్యనాయక్ జాతీయ స్థాయిలో కాంగ్రెస్ అనుబంద అల్‌ఇండియా అదివాసీ ఉపాద్యక్షుడుగా కొనసాగుతున్న వ్యక్తికి కొత్తకమిటిలో స్థానం కల్పించక పోవడం ఏమిటనే ప్రశ్న వ్యక్త మవుతంది.ఎవ్వరిని కమిటిలలోకి తీసుకోవాలి అనేది పార్టీ నిర్ణయమే కావచ్చు కాని ఎవ్వరు నిరంతరం ప్రజలను అంటిపెట్టుకని ఉంటున్నారు అనేది కూడా పరిగణలోకి తీసుకుని పదవులు ఇస్తే పార్టీ బలోపేతంకు ఉపయోగపడుతుంది.ఇప్పటికే కొండా సురేఖ తనకు ఇచ్చిన పదవికి రాజీనామా చేసిన విషయం విదితమే,తనకంటే జూనియర్లకు చోటుకల్పించి తనను అవమాన పర్చారని అవేదన చెంది రాజీనామా చేశారు.ఇంకా కమిటిలో స్థానం కొత్తవారికి కల్పించడం ఎవ్వరూ తప్పుపట్టడంలేదు. లేదంటే ఇట్లనే అసంతృప్తులు బైటకు రావడం పార్టీకి నష్టం జరుగుతుంది. గిరిజనులల్లో గట్టిపట్టుఉన్న బెల్లయ్యనాయక్ కాంగ్రెస్ పార్టీ అదికార ప్రతినిదికి రాజీనామా చెయ్యడం కాంగ్రెస్ పార్టీకే నష్టం జరిగే అవకాశంఉంది.పార్టీ తిరిగి పునరాలోచన చేస్తుందో లేదంటే యదాస్థితిని కొనసాగిస్తుందో చూడాలి .కాని బెల్లయ్యనాయక్ మాత్రం కొత్తకమిటిలో చోటు దక్కకపోవడంతో అసంతృప్తి చెంది ముందుగా పార్టీ అదికార ప్రతినిది పదవికి రాజీనామా చేశాడు.

# మన ఊరు మనబడి పనుల్లో వేగం పెంచాలి

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జిల్లాలో చేపడుతున్న మన ఊరు మనబడి పనుల్లో వేగం పెంచి జనవరి నెలలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలో డబుల్‌బెడ్ రూం ఇండ్లను ఈనెల 20వ తేదీనాటికి పూర్తి చేయాలన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మన ఊరు మనబడి, డబుల్ బెడ్‌రూంల నిర్మాణంపై అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి సంబంధిత శాఖల సిబ్బందితో సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనుల లక్ష్యాలను వెంటనే పూర్తిచేయాలని అన్నారు. మన ఊరు, మనబడి పనుల్లో భాగంగా చేపట్టే వివిధ 12రకాల పనులను జనవరి మాసంలో పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న రెండుపడకగదులను ఈనెల 20నాటికి పూర్తిస్థాయిలో లక్ష్యం చేరుకొని జనవరిలో ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కాంట్రాక్టర్లను వెంటపడి పనులు చేయించాలని ఆయన అన్నారు. ఎట్టిపరిస్థితుల్లో జాప్యం జరగకుండా చర్యలు తసుకోవాలని, ప్రతీరోజు నివేదిక పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డీఈవో కె.రాము, మన ఊరు మనబడి ప్రత్యేకాధికారులు, హౌసింగ్ దామోదర్‌రెడ్డి, ఈఈ చంద్రశేఖర్, సంబంధిత శాఖల ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కరాటే పోటీలలో పథకాలు సాధించిన విద్యార్థులు

**పాలకుర్తి, డిసెంబరు12 ప్రభాతవార్త :**



ఇటీవల హైదరాబాద్‌లో సుమన్ షూటూకాన్ కరాటే ఆధ్వర్యంలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీలలో పాలకుర్తి మండలం శాతాపురం క్రాస్‌రోడ్డులోని శ్రీబాలసరస్వతి విద్యార్థులు పథకాలు సాధించారని కరాటే మాస్టర్ బాలుకుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రెడ్‌స్టార్ కుంగ్‌ఫూ కరాటేలో శిక్షణ పొందారని ఆయన అన్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు కటాస్ విభాగంలో వరుణ్, శిరీష, అక్షయ, హరికృష్ణ బంగారు పతకాలు సాధించారని, అదేవిధంగా ఎండి.సలీంపాషా, రాధిక వెండి పతకాలు సాధించారని తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను గ్రాండ్ మాస్టర్ వెంకట్‌బాబు, రాజన్న, రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

# దేహదారుఢ్య పరీక్షల్లో సత్తా చాటిన యువతులు

**వరంగల్ పోలీస్ కమీషనర్ ఏ.వి. రంగనథ్**



**వరంగల్ క్రైం ప్రభాతవార్త డిసెంబర్ 12:** స్టయిఫండరీ ట్రైనీ కానిస్టేబుల్ సబ్ ఇన్స్పెక్టర్ ఎంపికలో భాగంగా మహిళలకు నిర్వహించిన దేహదారుఢ్య పరీక్షల్లో యువతులు పెద్ద ఎత్తున హాజరయి తమ సత్తా చాటారు. పోలీస్ నియామక మండలి నిర్దేశించిన మహిళ అభ్యర్దునుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన అనంతరం 800 మీటర్ల పరుగును నిర్వహించారు. ఈ పరుగులో నిర్దేశించిన సమయంలో పూర్తి చేసిన అభ్యర్తులను మాత్రమే పోలీస్ అధికారులు తదు పరి ఎత్తు హైజంప్ లాంగఖ జంప్ పరీక్షలు న్విహించారు. ఈ పరీక్షలను వరంగల్ పోలీసు కమిషనర్ క్షేత్ర స్ధాయిలో పరిశీలించడంతో పాటు మౌలిక సదుపాయల ఏర్పాట్లపై పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అభ్యర్దునులతో మాట్లాడుతూ ఈ నియామలు పూర్తి పారదర్శకంగా నిర్వహించ బడుతోందని దేహదారుఢ్య పరీక్షల సమయంలో ఏవరైప వ్యక్తులు అవకతవకలకు పాల్పడుతున్నట్ల లేదా ప్రత్యేకించి ఒక అభ్యర్ధికి అనుకూలంగా వ్యవహ రిస్తున్నట్లుగా అభ్యర్ధు దృష్టి వచ్చినచో సదరు అభ్యర్ధు చెస్ట్ బ్యాచ్ నంబర్లు తేదిని పోలీస్ కమీషనర్ 94910891005 నంబరకు లేదా అదనపు డిసిపి 9440795901 నంబర్ల్లకు సమాచారం అదించిలని సమాచారం అందిం చిన వారి వివరాలను గోప్యంగా వుంచుతామని తెలిపారు. ఈ పరీక్షల్లో అదనపు డిసిపి వైభవ్ గైక్వాడ్ ఛీఫ్ సూపరింటెండెంట్ తిరుపతి రెడ్డి ఏఆర్ అదనపు డిసిపిలు నాగయ్య సురేంద్ర జనార్ధన్ రెడ్డి కృపాకర్ సాంబయ్య అనంతయ్యతో పాటు పరిపాల విభాగం కమ్యూనికేషన్ ఐటీ కోర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల బత్రుకులు మారడం కోసమే సిపిఎం పోరాటాలు

◆ఎర్ర జెండా పట్టేకునేదే అన్యాయాన్ని ఎదిరించడానికి

◆తిమ్మాపురంలో జెండా అవిష్కరణ చేసిన రాష్ట్ర కమిటి సభ్యులు జగధీష్



**మాముసూర్ ప్రభాతవార్త డిసెంబర్ 12:** ఖిలా వరంగల్ మండలం సిపిఎం రంగశాయి పేట ఏరియా కార్యదర్శి మాలోత్ సాగర్ ఆధ్వర్యంలో తిమ్మాపూరం గ్రామాంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్టు జెండా అవిష్కరణ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కమిటి సభ్యులు జగధీష్ వరంగల్ జిల్లా సిపిఎం కార్యదర్శి చింతమల్ల రంగయ్య ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపడాపికి కమ్యూనిస్టు పార్టీలు పని చేస్తాయని ఈ పార్టీలతో ప్రజలు కలిసి రావడం సంతోషం అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో పేదల జీవితాలు రోజు రోజుకి దిగజారి పోతున్నాయని అందుకు కారణం ప్రభుత్వాలు తీసుకొనే ప్రజా వ్యతిరేక నిర్ణయాలని మండిపడ్డారు. ఉపాధి లేక గ్రామీణ పట్టణ ప్రాంతాల పేద ప్రజలు పెరిగిన ధరలకు సతమతం అవుతున్నారని అన్నారు. పేదలకు ఉపాధి మార్గాలను చూపెట్టాలని పట్టణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశ పెట్టి పట్టణ పేదలను ఆదుకోవాలని ప్రధాన డిమాండ్ చేశారు. బిజెపి వచాచక కార్పొరేట్ల ఆస్తులు లక్షల కోట్లకు పెరిగాయని పేదలు మాత్ర మరింత పేదరికంతో దేశంలో ఎక్కడ చూసిన ఆకలి కేకలు నిరుద్యోగం తాండవిస్తుందని అన్నారు. ఇప్పటికైన పేదలకు ఉపాధి పక్క ఇల్లు ప్రభుత్వ భూములు పేదలకు పంచాలని లేకుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ను ప్రజలే నిలదీస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గణపాక ఓదేలు దాసు రత్నం ధర్మారావు సాంబయూర్తి ఎండి అజ్జు అతిక్ ఉసిల్ల కుమార్ రాజు కొత్తూరు అనిల్ ఎసంపల్లి సతీష్ పార్టీ నాయకులు మేకల శ్రీనివాస్ దువ్వ ప్రదీఫ్ సిహెచ్ శ్రీనివాస్ గోనెలా బాషా చెక్క అనిత మాదేపల్లి నాగలక్ష్మి మేకల పద్మ ప్రేమలత మాచర్ల విజయ్‌పాలొగన్నారు.

## రాష్ట్ర స్ధాయి దివ్యాంగుల ఆత్మీయ సభ విజయవంతం

**రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షున్ని సన్మానించిన దివ్యాంగులు**



**వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 12:** రాష్ట్ర స్థాయి దివ్యాంగుల ఆత్మీయ సభ విజయ వంతం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు నవ తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర వ్యవస్ధాపక అధ్యక్షులు ఎండి అజీమ్ ఒక ప్రకటపనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ తూర్పు శాసర సభ్యులు నవ తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నన్నపునేని నరేందర్ ఆదేశాల మేరుకు రాష్ట్ర వ్యాప్తంగాఉన్న వివిధ దివ్యాంగ సంఘాల నాయకులు ముఖ్యులు బాధ్యులతో వరంగల్ లోనీ ఎల్.బి.నగర్ లోగల ముస్లిం కమ్యూనీటి హాల్ లో ఏర్పాటు చేసిన దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయ వంతం గా నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం విజయవంతం కు కృషి చేసిన దివ్యాంగులందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలపడం జరిగిందని టీఆర్ఎస్ ప్రభుత్వం వికలాంగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ ప్రోత్సహిస్తుందని దివ్యాంగులు టీఆర్.ఎస్ ప్రభుత్వానికి ఎల్లవేళలా పూర్తి సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా తనను శాలువాతో సన్మానించిన దివ్యాంగ మిత్రుల సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ ముఖ్య నాయకులు బండి చక్రపాణి అంబాడి రాజేందర్ సోమయ్య వీకు ఎల్లయ్య గాయి సతీష్ మౌలాభీ జూకంటి రేణుక పంతులు ప్రభాకర్ లక్ష్మి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వినతులు స్వీకరించిన నగర కమీషనర్



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త** బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నగర కమీషనర్ పి. ప్రావీణ్య పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించడం జరిగింది. విభాగాల వారీగా ప్రజావాణిలో మొత్తం 52 ఫిర్యాదులు రాగా వాటి వివరాలు ఇంజనీరింగ్ విభాగం 11, టౌన్ ప్లానింగ్ విభాగం 31, పన్నుల విభాగం 06, ప్రజారోగ్య, శానిటేషన్ విభాగం 4 ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్ యాదవ్, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సిటీ ప్లానర్ వెంకన్న, సెక్రటరీ విజయలక్ష్మి, డిప్యూటీ కమీషనర్ జోనా, సీహెచ్ఓ శ్రీనివాసరావు, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, వివిధ విభాగాల అధికారులు, పాల్గొన్నారు.

## జోగినీలకు ప్రభుత్వ పథకాలను అందించాలి.

**డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్**



**హసనపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 12:** రాజ్యాంగ హక్కుల వెలుగులో వచ్చిన చట్టాలను పథకాలను సక్రమంగా అమలు చేయాలనీ దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. డిబిఎఫ్ చేపట్టిన భారత రాజ్యాంగ హక్కుల ప్రచారోద్యమంలో భాగంగా సోమవారం హసనపర్తి మండలం సీతంపేట గ్రామంలో డిబిఎఫ్ రాష్ట్ర ఆర్యదర్శి చుంచు రాజేందర్ ఆధ్వర్యంలో భూమి ఉపాధి రెషన్ పెన్షన్ దళితబంధు పథకాలను సక్రమంగా అమలు చేయాలని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందస్సులో శంకర్ మాట్లాడుతూ పోరిడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టం ప్రకారం పని కల్పించడం లేదని రెండు సంవత్సరాల కింద చేసిన పనికి వెతానాలు చెల్లించకుండా చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. కూలీలకు వెంటనే పనులు కల్పించాలని అర్హులైన వారికి పెన్షన్ ఇవ్వకపోవడం తగదన్నారు. బహుజన శివసత్తులకు గౌరవ వెతనం జొగొని స్రీలకు ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 75 ఏళ్ల స్వతంత్ర దేశంలో జొగిని కుటుంబాలకు ప్రభుత్వం పథకాలు అమలు కాకపోవడం తగదని ఇళ్ళు పెన్షన్ దళితబంధు పథకాలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర మహిళ కార్యదర్శులు పులి కల్పన, బొర్ర సంపూర్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిలువేరు బిక్షపతి, జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్, నాయకులు వనశ్రీ దోమ రాకేష్, బౌతు రాద, అరుణ శ్రీనివాస్ బాగ్య జాడి అరుణ గుండాల రజిత శశికల బౌతు రాధ సారయ్య నరేష్ పెద్ద ఎత్తున ఉపాధిహామీ కూలీలైన హక్కుదారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆదిర్వదించిన ఎమ్మెల్యే అరూరి



**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 12:** ఖిలావరంగల్ మండలం మామునూర్ గ్రామంలో జరిగిన ఎర్ర సుజాత యాకుబ్ దంపతుల కూతురు శ్రావ్య సుధీర్ ల వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అరూరి రమేష్. ఈ కార్యక్రమంలో కాజీపేట పిఎసిఉస్ ఛైర్మన్ ఊకంటి వనం రెడ్డి స్ధానిక కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్ పాస్టర్ జన్ను ప్రభు కుమార్ మార్క్ డివిజన్ అధ్యక్షుడు స్పందన్ గౌడ్ డివిజన్ నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త** గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం 24వ డివిజన్‌లోని మట్టేవాడకు చెందిన మోత్కూరి సాయి శ్రవణ్ నిశ్చితార్థ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో బీజేపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కాటారం వార్త

## పిఏసిఎస్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

మహాముత్తారం, డిసెంబర్ 12, (ప్రభాతవార్త)



మహాముత్తారం మండల పిఏసిఎస్ కార్యాలయ భవనానికి సోమవారం పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంత కుమార్ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం జరుగగా ముఖ్య అతిథులుగా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ హాజరయ్యారు. ఈసందర్భంగా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ మాట్లాడుతూ..ఎన్నో దఫాలుగా కలెక్టర్ వినతులు అందించి కార్యాలయం భవనానికి స్థలం సేకరించి అనుమతులు పొందిన ఛైర్మన్ శాంత కుమార్‌కు పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్, ఎంపిటీసీ సురేష్, సర్పంచ్ లత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన పనులను పూర్తి చేయాలి

మహాముత్తారం, డిసెంబర్ 12, (ప్రభాతవార్త)



మండలంలోని ములుగుపల్లి, నల్లగుంట మీనాజీపేట, నిమ్మగూడెం గ్రామాలలో మన ఊరు - మన బడి కార్యక్రమంకు సంబంధించిన పనుల పురోగతిని మండల ప్రత్యేకాధికారి, ఎస్సీ కార్పోరేషన్ ఈడి సోమవారం తనిఖీ చేశారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నిమ్మగూడెం గ్రామంలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను తనిఖీ చేశారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ ఏలేశ్వరం రవీంద్రానాథ్, పంచాయతీ రాజ్ డిఈ శేషగిరి రావు, ఏఈ సురేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగ దినోత్సవం

కాటారం, డిసెంబర్ 12, (ప్రభాతవార్త)

సాధారణ పిల్లల వలే దివ్యాంగ పిల్లలు కూడా సర్వతోముఖాభివృద్ధి చెందే విధంగా భవిత కేంద్రంలో విద్య బోధన జరుగుతుందని పలువురు వక్తలు తెలిపారు. ప్రపంచ దివ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాటారం మండలకేంద్రంలోని విద్యావనరుల కేంద్రం వద్ద గల భవిత కేంద్రంలో సోమవారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఐఈఆర్‌పి సత్యనారాయణ మాట్లాడుతూ..ప్రతి వారం మంచం నుండి లేవలేని పిల్లలకు ఫిజియోథెరఫీ చెయ్యడం జరుగుతుందని తెలిపారు. వికలాంగులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వంకు వక్తలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నరివెద్ది సత్యనారాయణ, మోహన్ సింగ్, సుదర్శన్, జయరాజ్, రాములు, సతీష్, ప్రసాద్, సురేష్, పిల్లలు పాల్గొన్నారు.



# కాటారంలో జిల్లా స్థాయి క్రీడలు నిర్వహించడం ఆనందదాయకం

**-తిమ్మనకుంట క్రీడా మైదానం అభివృద్ధికి సహకరిస్తాం**

**-జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్**

**-కాటారంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు**

కాటారం, డిసెంబర్ 12, (ప్రభాతవార్త)

కాటారం మండలకేంద్రంలో జిల్లా స్థాయి క్రీడలు నిర్వహించడం ఆనందంగా ఉందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ అన్నారు. సోమవారం కాటారం మండలకేంద్రంలోని తిమ్మనకుంట క్రీడా మైదానంలో ఉత్సాహంగా జిల్లా స్థాయి అథ్లెటిక్స్ క్రాస్‌కంట్రీ ఎంపిక నిర్వహించినట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు



శ్రీహర్షిణీ-రాకేష్, ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు హాజరై మాట్లాడారు. తిమ్మనకుంట క్రీడా మైదానం అభివృద్ధి కొరకు పాటుపడుతామని అన్నారు. సిఐ రంజిత్ రావు మాట్లాడుతూ..క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని అన్నారు. ఎంపిపి పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ..ప్రతిరోజు గ్రౌండ్‌కు వస్తే ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. అనంతరం క్రీడ పోటీలను జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జెండా ఊపి ప్రారంభించారు. అథ్లెటిక్స్ ఎంపిక కోసం జిల్లా నలుమూలల నుండి 200మంది క్రీడాకారులు అండర్-16, 18, 20, మెన్, ఉమెన్ విభాగాలలో 2కెయం, 4కెయం, 6కెయం, 8కెయం, 10కెయం పరుగు పోటీల్లో పాల్గొన్నారని పూతల సమ్మయ్య తెలిపారు. ఎంపిక కాబడిన క్రీడాకారులను మహబూబాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పంపివ్వనున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సమ్మయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పొక్కూరి చినరాజయ్య, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి, యంపిటీసీలు తోట జనార్ధన్, జాడీ మహేశ్వరి, సర్పంచ్ తోట రాధమ్మ, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు జాగరి అజయ్, బెడిక రాజయ్య, సిరంగి రమేష్, సూదం సాంభమూర్తి, బండి ప్రసాద్, కోళ్ల నాగరాజు, రఘువీర్, విజయ్, విజయలక్ష్మి, వీరన్న, పూర్ణిమ, శ్రీనివాస్, రామిళ్ల రాకేష్, బీరెల్లి మహేష్, కందుకుల రాజయ్య, బొడ్డు రాజ్ కుమార్, యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, ఎస్ఐ శ్రీనివాస్, జనగామ కరుణాకర్ రావు, కొట్టె సతీష్, పున్నం సుమన్, యండి హైమత్, రూపేష్, సత్యం, కొండగొర్ల వెంకటస్వామి, పంతకాని మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ పాటించకుండా వ్యవహరించడం సరైంది కాదు

**-జెడ్పీటీసీ శారధ, పిఏసిఎస్ డైరెక్టర్ ఇనుకొండ వెంకట్ రెడ్డి**

మహాముత్తారం, డిసెంబర్ 12, (ప్రభాతవార్త)



మహాముత్తారం మండల కేంద్రంలో పిఏసిఎస్ భవనం కోసం నిధులు మంజూరు కాగా అట్టి భవన నిర్మాణానికి శిలాఫలకంను సోమవారం స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్ బాబును ఆహ్వానించ కుండా, శిలాఫలకంలో ప్రోటోకాల్ పాటించకుండా ఇష్టారీతిన వ్యవహరించడం సరైంది కాదని జెడ్పీటీసీ ఎల్.శారధ, సింగిల్ విండో డైరెక్టర్ ఇనుకొండ వెంకట్ రెడ్డి అన్నారు. పిఏసిఎస్ ఛైర్మన్ శాంత కుమార్ ఇంటి నుండి డబ్బులు పెట్టినట్లుగా కార్యక్రమాన్ని చేయడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. పుట్ట మధు, హింగే మహేందర్, మార్క రాము వీరంతా టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాత్రమే అని అన్నారు. రైతులకు సంబంధించినటువంటి కార్యక్రమంలో ప్రోటకాల్ పాటించకుండా ఇష్టారీతిన రైతుల డబ్బులతో సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అన్న చందంగా హంగామా చేశారని విమర్శించారు. ప్రారంభం కోసం వేసినటువంటి శిలాఫలకాన్ని వెంటనే తీసివేసి కొత్త శిలాఫలకాన్ని ఏర్పాటు చేయాలని, లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని డిమాండ్ చేశారు.

## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**-బోనాల జాతరలో దుద్దిళ్ల శ్రీనుబాబు**

పలిమెల, డిసెంబర్ 12, (ప్రభాతవార్త)

పలిమెల మండలంలోని బోడాయిగూడెంలో లక్ష్మీ దేవర జాతర బోనాల కార్యక్రమంలో ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు సోమవారం పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుండెబోయిన చిన్నన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దండేర రాజేందర్, వెంకటస్వామి, సారయ్య, మల్లయ్య, రాంచందర్, సమ్మయ్య, రాజు, సమ్మయ్య, పెద్ది కిరణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం

**-జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్**

కాటారం, డిసెంబర్ 12, (ప్రభాతవార్త)

బిఆర్ఎస్‌తోనే ఈప్రాంత నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందని జయశంకర్ భూపాలపల్లి జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ అన్నారు. సోమవారం కాటారం మండలకేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్‌లో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కాటారం, మహాముత్తారం, మల్హర్‌రావు, మహాదేవపూర్, పలిమెల మండలాల్లో రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని వాటి మరమ్మతుల కోసం



బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధు, తాము కలిసి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేయడం జరిగిందన్నారు. ఇందుకుగాను రోడ్ల మరమ్మత్తు, నూతన రహదారుల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసిందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండిపోయిందని, పుట్ట మధు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గతంలో ఏనాడు లేని విధంగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దారని అన్నారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ అభివృద్ధి కోసం మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధును గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈసమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్, డివిజన్ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, బిఆర్ఎస్ నాయకులు జోడు శ్రీనివాస్, కొంగొర్ల వెంకటస్వామి, మండల లక్ష్మారెడ్డి, జక్కు శ్రావణ్, గాలి సదువలి తదితరులు ఉన్నారు.

# కాలనీలలో సమస్యలను అడిగి తెలుసుకున్న ఎంమ్మెల్యే



భూపాలపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త
భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కోంటున్న ఇబ్బందులు, సమస్యలను అడిగి తెలుసుకోవటంలో భాగంగా సోమవారం ఉదయం పట్టణంలోని 18వ వార్డు గాంధీనగర్‌లో ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి పర్యటించారు. వార్డు పరిధిలో ఉన్న సమస్యల విషయంలో ప్రజల వద్దకు వెళ్లి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వార్డులను శుభ్రంగా ఉంచుకోవటం పట్ల ఎంఎల్ఎ కాలనీ వాసులను అభినందించారు. కాలనీలో చిన్నచిన్న రోడ్లు ఉన్నందున రోడ్లు, డ్రేనేజీ పనులు చేపట్టాలని కోరారు. ఒసీ వలన ఇండ్లు బీటలు వారుతున్నాయని, బ్లాసింగ్ మూలంగా దుమ్ము వస్తున్నందున చెట్లను నాటాలని సూచించారు. మైనార్టీ గురుకుల పాఠశాల తనిఖీ చేశారు. పిల్లలకు అందిస్తున్న భోజన సదూపాయాలను పరిశీలన చేశారు. అనంతరం ఎస్సీ బాలికల హాస్టల్‌ను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందిన అనంతరం ఇంటికి వచ్చిన వార్డు కౌన్సిలర్ ముంజాల మురళీధర్ ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్తహరిబాబు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, కౌన్సిలర్‌లు ముంజాల రవీందర్, పిల్లలమర్రి శారదనారాయణ, మేకల రజిత, నాగుల శిరీష, కుర్రిల్ల శ్రీనివాస్, ఆకుదారిమమతరాయమల్లు, నాయకులు కటకం జనార్దన్, గడ్డం కుమార్‌రెడ్డి, నాగుల దేవేందర్‌రెడ్డి, ఎండి కరీం, బిబి చారి, క్యాతరాజు సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.




## ఎంమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన లారీ యజమానులు



భూపాలపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త
భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వ జీవో ప్రకారం ప్రస్తుతం ఉన్న లారీ గ్రాస్ వేయిట్ మీద 5శాతం అధికంగా బొగ్గును ట్రాన్స్‌పోర్టు చేయటానికి అధికారులు అనుమతించినందున సోమవారం ఎంఎల్ఎను కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డిని లారీ ఓనర్స్ తరపున కలిసి ప్రత్యేక దన్యవాదములు తెలిపారు. లారీ యజమానులకు సంబంధించిన సమస్యలను సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకుపోయి పరిష్కరింపటకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్బంగా ఎంఎల్ఎను కోరారు. ఈ కార్యక్రమంలో ది కాకతీయఖని లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మేనం రాజేందర్, తుమ్మేటి రాంరెడ్డి, నాయకులు రొద్ద రవీందర్, పులి వేణుగోపాల్, జనగాం శ్రీనివాస్, బేతు రమేష్, కొటం సురేందర్, బిల్లా అశోక్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, తాటి జనార్ధన్ పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టీజన్ జేపీసీ జిల్లా కమిటీ ఎన్నిక



భూపాలపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త
తెలంగాణ విద్యుత్ ఆర్టీజన్ ఐక్య కార్యచరణ సమితి రాష్ట్ర ఛైర్మనన, కన్వీనర్ పిలుపు మేరకు విద్యుత్ ఆర్టీజన్ ఐక్య కార్యచరణ సమితి డిజన్ కార్యాలయం ఆవరణలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీని ఎన్నుకున్నట్లు సోమవారం తెలిపారు. జిల్లా జాయింట్ సెక్రటరీలుగా పడిదల విజేందర్, కాసగాని నరేష్, దార రామయ్య, లింగమల్ల రామచంద్రం, కదారి ధనుష్, కోశాధికారిగా వేమునూరి వెంకటరమణా చారి, జిల్లా మీడియా సెక్రటరీగా చిలువేరు శ్రీధర్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ..ఆర్టీజన్‌ల వేతన స్థిరీకరణలో సూచించిన పర్సనల్ పే, పర్సనల్ డి.ఏ. డిఏను బేసిక్ పే కు కలిపి 2022 సంవత్సరం నుండి స్థిరీకరణ చేయాలని కోరారు. ప్రస్తుతం జెయల్ఎం అండ్ ఎల్‌డిసి అండ్ సబ్-ఇంజనీర్‌లకు ఇచ్చే స్కేలుపై, పిఆర్‌సిలో ఆర్టీజన్‌లకు 2022సంవత్సరం పిఆర్‌సీ కల్పించాలని అన్నారు. విద్యార్హతలను బట్టి పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆర్టీజన్‌ల సమస్యలకు ఒకే సంస్థలో ఒకే రూల్ ఉండడం వల్ల ఆర్టీజన్ కార్మికులందరికీ న్యాయం జరుగుతుందన్నారు. కావున తక్షణమే ఆర్టీజన్ కార్మికులు అందరికీ ఏపిఎస్ఈబి రూల్స్ వర్తింపజేయాలని యాజమాన్యానికి తెలియజేస్తున్నట్లు పేర్కోన్నారు.

## త్వరలో గొర్లవీడులో పిహెచ్‌సి ఏర్పాటు




భూపాలపల్లిరూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త
భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామంలో పరిసర గ్రామాలకు మెరుగైన వైద్య సేవలను అందించుటకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంజూరు చేయించటం జరిగిందని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మందల లావణ్య అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంకు ఎంఎల్ఎ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ గొర్లవీడు గ్రామంలో ఈనెల 19న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ప్రారంభించటం జరుగుతుందని ఆ ప్రాంతానికి చెందిన ప్రజలు సేవలను వినియోగించుకోవాలని కోరారు. అదే విధంగా బిటి రెన్యూవల్, ఫ్లడ్ డ్యామేజ్ కింద రోడ్ల పునరుద్దరణకు నియోజక వర్గంకు రూ. 2440.2 లక్షలు ఎంఆర్ఆర్ గ్రాంట్ కింద మంజూరు అయ్యాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్, ఎంపిడివో అనిల్‌కుమార్, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో క్రిస్మస్ పండుగ సందర్బంగా జిల్లాలోని క్రైస్తవ కుటుంబాలకు జివంఆర్ఎం ట్రస్ట్ ఆద్వర్యంలో బట్టలను పంపిణీ చేశారు. అనంతరం మండలంలని ఆటవీ గ్రామాలైన ఆజంనగర్‌లో పర్యటించి ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించారు.

## ఆలయ నిర్మాణంకు విరాళాల వెల్లువ



భూపాలపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త
భూపాలపల్లి మంజూర్ నగర్‌లో ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి దంపతులు లోక కళ్యాణం కోసం నిర్మిస్తు నన్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోసం సోమవారం పలు వురు దాతలు తమ విరాళాలను అందజేశారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి పట్టణంకు చెందిన వెంకటేశ్వర ఆయిల్ డిపో యజమాని ఎల్లబోయిన రాంచంద్రం రూ. 1,00,116, దేవా గ్యాస్ ఏజన్సీ యజమాని బాసాని శ్యాం కుమార్ రూ. 1,00,116, 3వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి శారదనారాయణ ఆలయ నిర్మాణం రూ. 50 వేలను ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ ఛైర్ పర్సన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్తహరిబాబు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, కౌన్సిలర్‌లు ముంజాల రవీందర్, పిల్లలమర్రి శారదనారాయణ, మేకల రజిత, సిరుప అనిల్, నాగుల శిరీష, కుర్రిల్ల శ్రీనివాస్, ఆకుదారిమమతరాయమల్లు, నూనే రాజు, నాయకులు కటకం జనార్దన్, గడ్డం కుమార్‌రెడ్డి, చిరంజీవి, నాగుల దేవేందర్‌రెడ్డి, ఎండి కరీం, బిబి చారి, క్యాతరాజు సాంబమూర్తి, గర్రేపల్లి అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## ప్రజాదివస్‌లో వినతుల స్వీకరణ



భూపాలపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త
ప్రజల పిర్యాదులను సత్వరమే విచారణ చేపట్టి న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివస్ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన 13 పిర్యాదులను స్వీకరించిన ఎస్పీ సంబందిత అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. శాంతిభద్రతలకు సంబందించిన సమస్యల పరిష్కారంకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని ఈ సందర్బంగా వెల్లడించారు.

## పాఠశాల అభివృద్ధి పనులు వేగవంతంగా జరగాలి



చెన్నారావుపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త
మన ఊరు మనబడిలో భాగంగా పాఠశాలల అభివృద్ధి పనులు వేగవంతంగా జరగాలని మండల నోడల్ అధికారి ఉంర్రాతి సృజన్ తేజా అన్నారు. మన ఊరు మనబడి అభివృద్ధి పనులపై సోమవారం ప్రధానో పాధ్యాయుతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఆయా పాఠశాలల వారిగా పనుల పురుగోతి ఎలా ఉందో తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈపథకంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రజాప్రతినిధుల సహకారంతో పనులు వేగవంతం చేయాలన్నారు. ఇట్టి అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉంచడం సరికాదన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ రోజువారి పురోగతి పరిశీలిస్తున్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని మరిన్ని మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉంచాల న్నారు. ప్రధానోపాధ్యాయులు సరళ, ఫ్లోరెన్స్ మోహన్‌రావు, రజిని, మల్లయ్య, ఇంద్రయ్య, ఉమాశంకర్, ఈర్య, కుమారస్వామి, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఈడీడీపిపై ఎంపిడివోకు ఫిర్యాదు

నల్లబెల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త
మండలంలోని మేడపల్లి బ్రాంచి పోస్టు ఆఫీసులు విధులు నిర్వహిస్తున్న ఈడీడీపిపై పెన్షన్ డబ్బుల నుండి ప్రతి వ్యక్తి వద్ద ఆరు రూపాయలు అదనంగా వసూలు చేస్తుందని ఆసరవెల్లి గ్రామస్తులు ఎంపిడివో విజయ్‌కుమార్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తపాల శాఖలో పనిచేస్తున్న ఉద్యోగి పెన్షన్ దారుల వద్ద అదనంగా రూపాయలు వసూలు చేయడంపై ఇదేంటని ప్రశ్నించినందుకు ఆమె దాటవేసే ప్రయత్నం చేసిందని వారు పేర్కొన్నారు. ఇలా డబ్బులు వసూలు చేసే విధానానికి స్వస్తి చెప్పడంతో పాటు ఆమెపై చర్యలు తీసుకొని వేరొకరిని నియమించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధం

-రూ.2లక్షల వరకు ఆస్తి నష్టం



రేగొండ, డిసెంబర్ 12, ప్రభాతవార్త
మండలంలోని లింగాల గ్రామంలో మద్దెల నర్సయ్య అనే వ్యక్తి కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే వాడు. సోమవారం సుమారు 2గంటల ప్రాంతంలో తనకున్న పూరి గుడిసే ఒక్కసారిగా ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ఓ మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. బంధువుల శుభకార్యం కోసం ఉంచుకున్న రూ.20వేలు మండలో కాలిపోయాయి. ఇంట్లో ఉన్న సామాగ్రి దగ్ధం అయ్యింది. సుమారుగా రూ.2లోల ఆస్తి నష్టం వాటిల్లినట్లు గ్రామస్థులు తెలిపారు.

## ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం

### - జిల్లా కలెక్టర్ కె. శశాంక

*మహబూబాబాద్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*

ప్రజలు అందచేసిన విజ్ఞప్తులను సంబంధిత అధికారులకు పంపి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ కె. శశాంక తెలియచేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గ్రీవెన్స్ డేను పురస్కరించుకొని ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి పలు విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా నర్సింహుల పేట మండల కేంద్రానికి చెందిన కూరపాటి రాంబాబు తనకు రెండు కాళ్లు పనిచేయకపోవడంతో దివ్యాంగుడిగా మారానని తనకు ఫించన్ మంజూరు చేయాలని అదేవిధంగా బ్యాటరీ సైకిల్‌ను ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. అట్లే కురవి మండల కేంద్రానికి చెందిన బండారి రమేష్ అనే వ్యక్తి తన విజ్ఞప్తిని అందచేస్తూ బస్టాండ్ ప్రక్కనే ఉన్న తన ఫ్లాట్‌కు వెళ్లే రహదారిని ఆక్రమించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన డొనక శ్రీరాములు గ్రామంలో అపరిశుభ్రత వాతావరణం నెలకొందని, సిసి రోడ్లు, మురికి కాలువలు పలు రకాల సమస్యలను సర్పంచు పట్టించుకోవడం లేదని పాఠశాల విద్యార్థులు మల, మూత్ర విసర్జనకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో పేర్కొన్న విజ్ఞప్తులను సంబంధిత అధికారులకు పంపించి సత్వరమే పరిష్కారమయ్యేటట్లు చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎం. డేవిడ్, జెడ్పీ సీఈవో రమాదేవి, డిఆర్డీవో పిడి సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపర్చాలి

### - ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా వివిధ జబ్బుల బారిన పడుతున్న ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స కోసం ఏరియా పిహెచ్‌సి, సబ్ సెంటర్లలో సౌకర్యాలు ఏర్పాటుచేయాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య అన్నారు.న సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని, ప్రజల అనారోగ్యాలతో వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ ఆసుపత్రి దోపిడిని అరికట్టంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అదేవిధంగా వైద్య రంగానికి సరిపడా నిధులను కేటాయించి వైద్యులు వైద్యపరికరాలను అవసరానికనుగుణంగా చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు ఇరుగు అనిల్, జిల్లా నాయకులు బంగారు శ్రీనివాస్, కార్తీక్, ప్రవీణ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ వికలాంగుల వేదిక మండలాధ్యక్షుని ఏకగ్రీవ ఎన్నిక

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని మాధవాపురం గ్రామానికి చెందిన దుడ్డల బ్రహ్మంను తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బూర్ల ఉపేందర్ గౌడ్ సోమవారం మండలాధ్యక్షునికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ గత అనేక సంవత్సరాల నుండి దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాల్లో చురుకుగా పాల్గొం టున్న ఆయన సేవలను గుర్తించి మహబూబాబాద్ మండలాధ్యక్షునిగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మం మాట్లాడుతూ నా ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున



కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అదేవిధంగా దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం నా శక్తివంచన లేకుండా నా శాయశక్తులు ఎళ్లవేళలా కృషి చేస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవస్థాపకులు మేకల సమ్మయ్య, అధ్యక్షులు సుతారి రమేష్, మహిళా అధ్యక్షురాలు లలిత, జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్తకు చేరిన ఆకేరు వాగు డ్యాం

### - డ్యాం నుండి నీరు వృధా అవుతుంది

### - పట్టించుకోని అధికారులు

*నెల్లికుదురు/మహబూబాబాద్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*

ఆకేరువాగు సమస్యను పరిష్కరించాలని సోమవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కె. శశాంకకు గ్రామస్తులు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1964 సం॥లో ఆకేరు వాగుకు శంఖుస్థాపన జరిగింది. అప్పటి నుండి ఇప్పటివరకు ఆనకట్టకు సంబంధించిన ఎలాంటి పునర్నిర్మాణం జరగలేదు. 1964 సం॥లో నిర్మించిన గేట్లతోనే ఇప్పటివరకు కొనసాగుతున్నాయి. ఆ గేట్లు తుప్పు పట్టి శిథిలావస్థకు చేరుకున్నాయి. అయితే ఈ మధ్య కాలంలో నర్సింహులపేట, నెల్లికుదురు మండలం కొమ్ములవంచ, మదనతుర్తి, బ్రాహ్మణ కొత్తపల్లి శివారులో ఉన్న ఇసుక కోసం ఈ డ్యాంకు అమర్చిన గేట్లను గుర్తు తెలియని వ్యక్తులు పగుల గొట్టడం వలన ఆ డ్యాంలో నీళ్లు లేకుండా చేయడం వలన ఆకేరు వాగు పరివాహక ప్రాంతం రైతులు పంటలకు నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయన్నారు. దళారులు రాత్రి, పగలు తేడా లేకుండా తొర్రూరు, దంతాలపల్లి, మహబూబాబాద్ పట్టణాలకు తరలిస్తూ అక్కడ ఉన్న రైతుల పొలాల కింద మొత్తం సొరంగం కొడుతూ ఇసుకతో వ్యాపారం చేస్తున్న దళారులు అడ్డు వచ్చిన రైతులపై ట్రాక్టర్ డ్రైవర్లు, వారి యొక్క లేబర్లను ఉసిగొల్పి దాడులు చేస్తున్నారన్నారు. ఈ విషయంపై పోలీసులకు అనేక సార్లు సమాచారమిచ్చిన పట్టించుకోకుండా జాప్యం చేస్తున్నారు. అదేవిధంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లటంతో రైతులను బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఇట్టి విషయము నందు సమగ్ర విచారణ జరిపించి పునరాలోచన చేయాలని రైతులు కోరుచున్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్

*కురవి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*

మాజీ ఎమ్మెల్సీ వెంకట్ రెడ్డి సతీమణి వెడవల్లి వెంకటమ్మ ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులను రాష్ట్ర



గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్ పరామర్శించారు. సోమవారం సీరోలు మండల కేంద్రంలోని వెంకట్ రెడ్డి స్వగృహం నందు వెంకటమ్మ చిత్రపటానికి మంత్రి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం వెంకట్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి మంత్రి కంటతడి పెట్టుకున్నారు. ఆమె వెంట జిల్లా నాయకులు గుగులోతు శ్రీరాం నాయక్, జెడ్పీటీసీ బండి వెంకట్ రెడ్డి, కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బోడ శ్రీను, సుందర్ నాయక్, వెంకట్రా మనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్పీడ్ గన్ నిబంధనలకు తూట్లు

### - బస్సు యజమానుల నుండి ముడుపులు ముట్టినట్లు ఆరోపణలు

### - విద్యార్థుల భద్రతపై ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు

*మరిపెడ, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*

సమాజంలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించాలనే ఉద్ధేశ్యంతో ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్పీడ్ గన్ నిబంధనలను జిల్లా వ్యాప్తంగా ఉన్న స్కూల్ బస్సులకు నీరు గారిపోతుంది. యాభై కిలోమీటర్ల వేగాన్ని నియంత్రించే స్పీడ్ గన్ ఏర్పాటు చేసుకుంటేనే ఏ వాహనానికైనా ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇవ్వాలనే ప్రభుత్వాదేశాన్ని స్కూల్ బస్సు యజమానులు గాలికి వదిలేశారు. రవాణా శాఖాధికారులు మీనమేశాలు లెక్కిస్తున్నట్లు బహిర్గతంగానే ప్రజలు విమర్శిస్తున్నారు. ముఖ్యంగా స్కూలు బస్సులకు ఈ స్పీడ్ గన్‌లను ఏర్పాటుచేసే దిశపై కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర రవాణా శాఖ నుండి ఆదేశాలు ఉన్నప్పటికీ కింది స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదు. పాఠశాలలు పున:ప్రారంభమై సుమారు 6 నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఈ నిబంధనలను అమలు చేయకపోవడంపై ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 190 ప్రైవేట్ పాఠశాలల బస్సులు ఉన్నాయి. పాఠశాలల పున:ప్రారంభానికి ముందే బస్సులకు ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించినప్పటికీ అవి కేవలం నామమాత్రంగానే జరిగాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం 20 నుండి 30 శాతం బస్సులను కేవలం నామమాత్రపు పరీక్షలు నిర్వహించి మమ అనిపిస్తున్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. వాస్తవానికి స్పీడ్ గన్ ఏర్పాటుచేసుకుంటేనే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇవ్వాలనే నిబంధన ప్రభుత్వం నుండి కఠినంగా ఉన్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలన్నారు.




## రెండు పడక గదుల ఇళ్ల సమస్యలు పరిష్కరించాలి

*కురవి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం సామాన్యుని సొంత ఇంటి కళ నెరవేరాలనే నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు మండల కేంద్రంలో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని డబుల్ బెడ్‌రూం ఇళ్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోత్ కిషన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు ఇమ్మాన్యుయల్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు విద్యుత్ సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవటం వలన లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని, అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగడి నర్సయ్య, నిమ్మశెట్టి వెంకటేశం, సుజాత, రాగం హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

# బాప్టిస్ట్ ప్రార్థన మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### -ముఖ్య అతిథిగా పాల్గొన్న తూర్పు ఎమ్మెల్యే

*ప్రభాతవార్త, పోచమ్మమైదాన్*

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని యాకూబ్ పుర బాప్టిస్ట్ ప్రార్థన మందిరంలో జరిగిన అసోసియేషన్ ఆఫ్ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్స్, లీడర్స్ క్రిస్టమస్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై నూతన వస్త్రాలను



పంపిణీ చేసిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సర్వమత సమ్మేళనమని, ఇక్కడ ప్రజలంతా కలిసి మెలసి ఐకమత్యంతో పండుగలు జరుపుకుంటారని. సీఎం కేసీఆర్ నాయకత్వంలో, మంత్రి కేటీఆర్ నేతృత్వంలో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నానని, అందరికీ అందుబాటులోనే కలెక్టర్ భవన నిర్మాణ సముదాయాలు, నూతన బస్టాండ్ ఉండడంతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ వస్కుల బాబు, ముఖ్య నాయకులు, అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గందం అరుణ్ జేమ్స్, సంఘం ప్రతినిధులు, పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎంఏ వరంగల్ జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం

### -పాల్గొన్న కేంద్ర, రాష్ట్ర ఐఎంఏ ప్రతినిధులు

*ప్రభాతవార్త, పోచమ్మమైదాన్*

గ్రేటర్ వరంగల్ జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ 2022-23 నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా వారి ప్రమాణ స్వీకార



మహోత్సవం ఐఎంఏ హాల్‌లో కేంద్ర, రాష్ట్ర, జిల్లా ఐఎంఏ ప్రతినిధులచే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ డాక్టర్ బి.ఎన్ రావు, కేంద్ర, రాష్ట్ర ఐఎంఏ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి ప్రెసిడెంట్‌గా డాక్టర్ రాకేష్ వద్దిరాజు, జనరల్ సెక్రటరీగా డాక్టర్ సనత్ కుమార్ తుంగతుర్తి, ట్రెజరీగా డాక్టర్ అజిత్ మహమ్మద్‌లతో పాటు నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వరంగల్ జిల్లా ఐఎంఏకు నూతన ప్రెసిడెంట్‌గా ఎన్నికైన డాక్టర్ రాకేష్ వద్దిరాజుకు ఐఎంఏ కేంద్ర రాష్ట్ర ప్రతినిధులు, ప్రముఖ డాక్టర్లు, కమిటీ మెంబర్లు ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపి ఆయనకు గజమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ఐఎంఏ ప్రతినిధులు, వరంగల్ జిల్లా ప్రతినిధులు సీనియ జూనియర్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# మిఠాయి దుకాణం ప్రారంభోత్సవంలో రాజనాల

*పోచమ్మమైదాన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని జేపీఎన్ రోడ్‌లో గల బ్రింగి రాజ్



మిఠాయి దుకాణం సోమవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి పాల్గొని భవిష్యత్తులో ఇంకా ఎంతగానో వ్యాపార అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను నిబంధనల ప్రకారమే చేస్తున్నాం

### ..ఎవరికి ఇబ్బంది చేయడం లేదు గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ

*ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 12:*

ఎల్కతుర్తి మండలం లోని ఇంద్రనగర్ చింతలపల్లి మడిపల్లి రోడ్డుకు సంబంధించిన రోడ్డు మూడు కిల్లో మీటర్ల దూరంలో రోడ్డు పనులు నిర్మిస్తున్న క్రమములో భూమికి సంబంధం లేని ఇతర వ్యక్తులు పనుల పై ఆటంకం చేమడం పై రైతులు ఆవేశం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా



గ్రామాల సర్పంచు కాదరి రమాదేవి కుడితాడి అనిత రాజు ఎంపీటీసీ బోంకురి రజిత మాట్లాడుతూ పత్తి నష్టం అనేది అవాస్త వమని రోడ్డు పనులు ఏ.ఈ.డి.ఈల నిబంధనల ప్రకారమే పనులను చేస్తున్నామని అన్నారు. చింతలపల్లి గ్రామానికి చెందిన రైతులు మాజీ ఎంపీటీసీ కొమురయ్య బొంకూరు మెండయ్య చిలుముల రమేష్ సుంచు శ్రీధర్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేసి బొంకూరు కొముర్యకు సంబంధించిన ప్రభుత్వ భూమికి ఎలాంటి నష్టం జరగలేదని రైతుల ఆధ్వర్యంలో తెలిపారు. పిర్యాదు చేసిన సదర వ్యక్తి కి భూమికి ఎలాంటి సంబంధం లేదని ఉపాధి హామి ఫ్లిడర్ ఛానల్ హరిత హరాన్ని చెడగొట్టి పంటను ఏర్పాటు చేసినట్లు చింతలపల్లి గ్రామ రైతులు తెలిపారు. ఈజీఎస్ అధికారులు వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపల్లి సర్పంచ్ ఎంపీటీసీ గ్రామాల రైతులు నాయకులు మదర్ తదితరులు పాల్గొన్నారు.

# అంజనేయ ఆలయానికి రాతిద్వారం విరాళం

*భీమదేవరపల్లి ప్రభాతవార్త డిసెంబర్12:*

కొత్తకొండ లో ఆంజనేయ దేవాలయ కు రాతిద్వారం విరాళంగా అందజేయడం జరిగింది. సోమవారం రోజున తెలంగాణ లో ప్రసిద్ది చెందిన వీరభద్ర దేవస్దానం పరిధిలోని ఆంజనేయ దేవాలయం కు అర్చకులు మొగిళిపాలెం రాంబాబు కుటుంబ సభ్యులు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు కొత్తకొండ దేవాస్దాన అర్చకులు తదితరులు ప్రాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

*వేలేరు ప్రభాతవార్త డిసెంబర్ 12:*

మండలంలోని పీచర గ్రామానికి చెందిన నకీర్త ఎల్లయ్య అనారోగ్యంతో



బాధపడుతూ ఇటీవలే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కడియం శ్రీహరి సోమవారం మృతిడి కుటుంబా సభ్యులను పరామర్శించి ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏలూరి వీరయ్య మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుజ్జుల రాంగోపాల్ రెడ్డి మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ బైరబోయిన గట్టయ్య మాజీ ఉపసర్పంచ్ మారబోయిన రాజు టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాళాశాల విద్యార్ధినిలకు ట్రాఫిక్ పై అవగాహన

### ..వరంగల్ ట్రాఫిక్ ఇన్సెపెక్టర్ జి.బాబులాల్

*వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర్ 12:*

వరంగల్ డివిజన్ పరిధిలోని ఎ.యస్.యం కళాశాల విద్యార్ధినిలకు ట్రాఫిక్ ఇన్సె పెక్టర్ జి. బబులాల్ ట్రాఫక్‌పై సోమవారం అవగాహన సదస్సు




నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎ.యస్. యం మహిళ కాళాశాల విద్యార్ధినిలకు విద్యా బోధనలో అనువైన కళాశాల అని అన్నారు. కళాశాలకు వచ్చేక్రమంలో విద్యార్ధినిలు వాహనాలు లైసెన్స్ లుకలిగి ఉండాలని హెల్మెంట్ తప్పకుండా ధరించాలని సూచించారు. సైబర్ క్రైమ్ నేరాల గురించి అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ జరిగితే 1930 నంబర్‌కి కాల్ చేయాలని ఎవరైనా అబ్బాయిలు అమ్మాయిలకు ఈవ్ టీజింగ్ చేస్తే షీ టీమ్ కు వాళ్లకు ఫిర్యాదు చేయాలని అన్నారు. విద్యార్ధినుల పట్ల ఉపాధ్యాయులు బాధ్యతతో ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని వారికి ఎమైనా సమస్యలు ఉంటే సేహ పూర్వకంగా చేయూతను ఇవ్వలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్ధినిలు ప్రిన్సిపాల్ సుకుమారి ట్రాఫిక్ యస్ఐలు రావెళ్ళ రామారావు రాజబాబు తదితరుతు పాల్గొన్నారు.

# కొయ్యూర్ ఎస్ఐలు సత్యతనారాయణ, ప్రశాంత్ బదిలీ

### -కొయ్యూర్ నూతన ఎస్ఐగా వి.నరేష్

*మల్హర్‌రావు, డిసెంబర్ 12, ప్రభాతవార్త*

కొయ్యూర్ ఎస్ఐ తనుగుల సత్యనారాయణ, ఎస్ఐ-2 ప్రశాంత్‌లను బదిలీ చేస్తూ సోమవారం జిల్లా ఎస్పి జే.సురేందర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్ఐ సత్యనారాయణను విఆర్‌కు, ఎస్ఐ ప్రశాంత్‌ను భూపాలపల్లి ఎస్ఐ-2గా బదిలీలో పేర్కొన్నారు. కాగా కాళేశ్వరం ఎస్ఐ-2గా విధులు నిర్వహిస్తున్న వి.నరేష్ కొయ్యూర్ నూతన ఎస్ఐగా విధుల్లో చేరనున్నారు.

# ధనుర్మాసవ్రత మహోత్సవాలకు ముస్తాబైన గార్ల శ్రీలక్ష్మీ నారాయణస్వామి దేవాలయం

**-దేశంలోనే అరుదుగా ఉండే శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయాలు**

**- 80 ఏండ్లకు పైబడి వెలసిన శ్రీక్ష్మీనారాయణస్వామి ఆళ్వార్లు**

**- డిసెంబర్16 నుండి జనవరి15 వరకు ధనుర్మాసోత్సవాలు**

*గార్ల, డిసెంబర్12 ప్రభాతవార్త:*

జిల్లాలోనే చరిత్ర ప్రసిద్ధి గాంచిన గార్ల మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో ధనుర్మాసోత్సవాలను ఈ నెల 16వతేదీ నుండి జనవరి 15వతేదీ వరకు వైభవంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వహకులు, అర్చకులు అన్ని సన్నాహాలు చేస్తున్నట్లు ఆలయ వంశపారంపర్య అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చారీలు అన్నారు. సకల జనులకు వేరువేరు దేవతలున్నా లక్ష్మీ అక్కరలేని వారు ఉండరు, అందరికి లక్ష్మీ సంపద కావాల్సిందే కదా.. సృష్టికర్త బ్రహ్మ మోదలుకొని మానవులదాకా అందరికి సిరిసంపదలు, మంగళసౌభాగ్యములు అవసరమే, వీటన్నింటిని ప్రసాదించేది లక్ష్మీ అమ్మవారు. లక్ష్మీదేవికి ప్రీతికలిగించు యజ్ఞములు, పూజలు నిర్వహిస్తు శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయం చుట్టు 11ప్రదక్షణలు చేసి లక్ష్మీఅమ్మవారికి కోరికలు విన్నవించుకుంటే అనుగ్రహములు సిద్ధిస్తాయని, అష్టలక్ష్మీ కటాక్షం కలుగుతుందని భక్తుల నమ్మకమని అర్చకులు తెలిపారు.



**ధనుర్మాస విశిష్టత:** సూర్యుడు ధనురాశిలో ప్రవేశించడంతో ఆ ధను సంక్రమణ ముహూర్తంలోనే పవిత్ర ధనుర్మాస వ్రతం ఆరంభమౌతుంది. 'మాసానాం మార్గశిరోహం' మాసాలతో మార్గశిర మాసాన్ని నేను అని శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతలో ప్రకటించాడు. మార్గం అంటే దారి భగవానుడే అనే అచంచల విశ్వాసాన్ని పెంపొందింప చేసే ఇహపరాలలో కైంకర్య భాగ్యం ఇచ్చేది. మార్గశిర వ్రతం ఈ మాసం పరమ పవిత్రమైంది. ఈ కాలంలో మనం చేసే దైవసాధన ఉత్తమోత్తమ ఫలితాలను ఇస్తుంది. గోదాదేవి శ్రీకృష్ణభగవానుని పొందడం కోసం ఈమాసంలో తిరుప్పావై (ధనుర్మాస) వ్రతం ఆచరించింది.

**ఆలయ నిర్మాణం స్వామివారి చరిత్ర- విశిష్టత:** దేశంలోనే అరుదుగా ఉండే లక్ష్మీనారాయణస్వామి దేవాలయాలలో 8దశాబ్ధాల పైబడి గార్లలో ఈ దేవాలయం వెలియడం విశేషం. గార్ల పట్టణ నడిబొడ్డున శ్రీవెంకటేశ్వరస్వామిని ప్రతిష్టించేందుకు దేవాలయాన్ని నిర్మించగా ఒకభక్తునికి దర్శనమిచ్చి కొత్తగానిర్మించిన ఆలయంలో ప్రతిష్ఠించరాదని స్వామి విముఖత వ్యక్తం చేయగా స్వామివారి అనుగ్రహం మెరకు ప్రతిష్ట నిలిచిపోయింది. ఇదే సమయంలో గార్ల పట్టణంలోని మెయిన్ రోడ్డులో యాదవ కులానికి చెందిన భక్తురాలు బంకుమల్లమ్మ గృహనిర్మాణానికి పూనుకోగా ఆ త్రవ్వకాలలో సుందరమైన విగ్రహాలు లభ్యమయ్యాయి. వాటిని లక్ష్మీనారాయణస్వామి, ఆళ్వార్లుగా గుర్తించి కాండూరి నరసింహచార్యుల ఇంటి వద్ద ఉంచి కొంత కాలం ధూప, దీపా నైవేధ్యాలతో పూజలు నిర్వహించారు. గార్ల పట్టణ ప్రముఖులు మాటేటి వరవరరావు దంపతులు శ్రీగోదాదేవి అమ్మవారి విగ్రహాల ప్రతిష్టాపనకు నడుం బిగించారు. స్థానికంగా విరాళలు సేకరించి అప్పటి ఆలయ అర్చకులైన కాండూరి నరసింహచార్యులు, భక్తుల సలహా సహకారంతో లక్ష్మీనారాయణస్వామి, భూదేవి, నీలాదేవి, గోదాదేవి ఉత్సవ విగ్రహలను తెప్పించి ఆలయంలో ప్రతిష్టించారు. కొంతకాలం తదుపరి శిధిలమవుతున్న ఈ దేవాలయాన్ని పట్టణ వర్తకప్రముఖులు పుల్లఖండం సత్యనారాయణ ఆలయ మండపం కప్పుడు స్లాబు, ఆలయ ప్రాంగణంలో నాపరాళ్ళు వేయించి తనభక్తిని చాటుకున్నారు. ప్రతి ఏటా ఈ ఆలయంలో మార్గశిర మాసంలో ధనుర్మాస ఉత్సవాలు, పూజా కార్యక్రమాలు చేస్తు భోగినాడు కళ్యాణం, చైత్రశుద్ధి పౌర్ణమినాడు శ్రీలక్ష్మీనారాయణస్వామి కళ్యాణం, ఉగాదినాడు పంచాంగ శ్రావణం, ఈశ్రావణమాసంలో గోదాలక్ష్మీకి లక్షలక్ష్మీ కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించడం అనావాయితీ.



**నిత్యవిధి కార్యక్రమాలతో పాటు విశేష కార్యక్రమ వివరాలు:** కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా గార్లనడిబొడ్డున వెలసిన శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో ధనుర్మాస వ్రతఉత్సవాలలో భాగంగా ఈనెల 16 శుక్రవారం రాత్రి గం.06.15ని.లకు ధనుర్మాస ఆరంభం. మొదటి పాశుర విన్నపము తీర్థప్రసాద వినియోగము. 18న ఆదివారం ఉదయం గం.09.15ని.లకు హన్‌మాన్‌చాలీసా 41పర్యాయములు. 23న శుక్రవారం ఉదయం 10.30గం.లకు గోదాలక్ష్మీ అమ్మవారికి మహిళాభక్తులచే సామూహిక లక్ష్మీ సహస్రనామ కుంకుమ పూజ. 25న ఆదివారం ఉదయం 11గంటలకు స్వామివారికి, అమ్మవారికి శ్రీపుష్పయాగం. 2023జనవరి1న ఆదివారం నూతన ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఉదయం 8గం.లకు హనుమాన్‌చాలీసా 108పర్యాయములు. 2న సోమవారం ముక్కోటి ఏకాదశి ఉదయం 5గం.లకు ఉత్తరద్వార దర్శనము. ఉదయం 10గం.లకు విష్ణుసహస్రనామ స్తోత్ర పారా యణ 108పర్యాయములు. 3న మంగళవారం ఉదయం 10గం.లకు హరేరామ నామసం కీర్తన, ద్వాదశి పార్వాణ. 8న ఆదివారం రాత్రి 6గం.లకు గోదాలక్ష్మీ అమ్మవారికి దీపోత్సవము. 10న మంగళవారం నుండి 12న గురువారం వరకు అధ్యయనోత్సవములు. 11న బుధవారం ఉదయం 11గం.లకు గోదాదేవి అమ్మవారికి కూడా రైఉత్సవం. 108గంగాళములతో దివ్య పాయసనైవేద్యం. 12న గురువారం రాత్రి6గం.లకు పరమపదోత్సవం. 14న శనివారం ఉదయం 10గం.లకు గోదారంగనాధుల కళ్యాణము. 15న ఆదివారం మకర సంక్రాంతి ప్రత్యేక పూజలతో ధనుర్మాస వ్రతమహోత్సవములు ముగుస్తాయని వంశపారంపర్య ఆలయ అర్చకులు శ్రీకాండూరి లక్ష్మీనారాయణ చార్యులు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 6.15గం.ల నుండి 7గం.ల వరకు భక్తుల గోత్రనామాలతో అర్చన, సాయంత్రం 6గం.ల నుండి 7.30గం.ల వరకు ఆరాధన భజనకార్యక్రమాలు అనంతరం తీర్థప్రసాద వినియోగం కలదు. ప్రతి శుక్రవారం ఆలయంలో రాత్రి 6గం.ల నుండి 6.30గం.ల వరకు గోదాలక్ష్మీ కుంకుమ పూజలు నిర్వహించబడునని తెలిపారు. త్రికాలాల్లో దైనందిన కార్యక్రమాలతో ఆలయంలో దూప, దీప నైవేద్యాలతో విజయాలను చేరూర్చాలని, సిరిసంపదలు కలుగ జేయాలని, కన్యలకు కాళ్యాణమస్తు అని దీవేన అందించాలని దేవాలయం చుట్టు 11 ప్రదక్షణలు చేసి స్వామివారికి, లక్ష్మీదేవికి, గోదాదేవికి వస్త్రాలు సమర్పించి ఒడినింపి వివిధ పూజలు నిర్వహిస్తు భక్తిశ్రద్ధలతో 9దశాబ్దాలుగా కొలవడం జరుగుతుందని అర్చకులు తెలిపారు. ధనుర్మాసవ్రత నెలరోజులు భక్తులు గోత్రనామాలతోపూజలు జరుపబడునని, అమ్మవారికి చీరలు సమర్పించు భక్తులు ఒకరోజుముందుగా ఇవ్వాలని, భక్తులు ఈధనుర్మాసోత్సవాలకు అధికసంఖ్యలలో పాల్గొని దేవుణికృపకు ప్రాప్తులు కాగలరని ఆయన కోరారు.






## పెసా మొబిలైజర్ల వేతనాలు చెల్లించాలి

*గూడూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త*

పెసా మొబిలైజర్ల బకాయి గౌరవ వేతనాలను వెంటనే చెల్లించే ఏర్పాటు చేయాలని మండలంలోని పెసా గ్రామసభల మొబిలైజర్లు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు సోమవారం గూడూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయలక్ష్మికి వినతిపత్రం అందజేసారు. ఏజెన్సీ గ్రామపంచాయతీలలో పెసా మొబిలైజర్లుగా పని చేస్తున్న వారికి నాలుగు సంవత్సరాలుగా వేతనాలు చెల్లించడం లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. అదే విధంగా పసా గ్రామసభలను బలోపేతం చేసే దిశగా కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతిరాజ్ చట్టం 2018 ప్రకారం గిరిజన గ్రామాలలోని ప్రజల ఆచారాలు, సాంప్రదాయాలు, సామాజిక వనరులను కాపాడుకోవడానికి పెసా గ్రామసభ విశేషాధికారాలు కలిగి ఉందని, గ్రామాభివృద్ధి పనులకు సంబంధించి పెసా గ్రామసభల్లోనే తీర్మానాలు చేయాలని అన్నారు. షెడ్యూల్డు గ్రామ పంచాయతీల్లో ప్రతి రెండు నెలలకు ఒకసారి పెసా గ్రామసభ నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెసా మండల కోఆర్డినేటర్ రామన్ననాయక్‌తో పాటు పలువురు పెసా మొబిలైజర్లు పాల్గొన్నారు.



## శివాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని బొమ్మల గుడి శివాలయంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు నిత్య అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావుతో పాటు స్థానిక కౌన్సిలర్ మద్ది లావణ్య సంపత్, కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, పాతకాల రమేష్, భోగం వెంకటేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దాసరి ఆశీస్సులు తీసుకున్న సర్పంచ్ గుండేటి మధు యాదవ్

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలం హరిపురం గ్రామ సర్పంచ్ గుండేటి మధు యాదవ్ జన్మదినం సందర్భంగా హరిపురం గ్రామంలో మెడికవర్ హస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. అలాగే మొక్కలు నాటి పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్, స్వీట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ గుండేటి మధు యాదవ్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుండేటి మధు యాదవ్ ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు మరింత సేవలు అందించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కర్ర మహేందర్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, కనికిరెడ్డి సతీష్, మ్యారవేయిన సాయిలు, తుమ్మల చంద్రయ్య, ముప్పు రాకేష్, ఈత లక్ష్మయ్య, కాసారపు మహేష్, బొమ్మ మహేష్, కంది మల్లేష్, బొంకూరి రాజు, గందం ప్రవీణ్, శంకర్, లక్ష్మయ్య, రాజయ్య, మహేష్, మహేందర్, పిట్టల అరుణ్, వీరయ్య, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆడ శిశువు విక్రయ సంఘటనపై విచారణ

నెక్కొండ, డిసెంబర్ 12, ప్రభాతవార్త
నెక్కొండ మండలంలోని నెల వయస్సు గల ఆడ శిశువు విక్రయం సంఘటన సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం అవుతున్న సంఘటనపై స్పందించిన జిల్లా బాలల పరిరక్షణ విభాగం వరంగల్ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు పిట్టకాలు తండా గ్రామపంచాయతీ పరిధిలోని నాజీతండా గ్రామంలో చోటుచేసుకున్న సంఘటనపై విచారణ నిర్వహించడం జరిగింది. వెలుగు చూసిన ఈ సంఘటనలపై బాలల పరిరక్షణ విభాగం వరంగల్ ఒక బృందంగా సంఘటన గ్రామాన్ని సందర్శించి శిశు తల్లిదండ్రులతో మాట్లాడగా వారు తెలిపిన వివరాల ప్రకారం బాలిక రెండో కాన్పుగా కూడా మళ్లీ అమ్మాయి పట్టడంతో మగపిల్లవాడు పుట్టలేదని నిరాశ చెంది. ఇద్దరు ఆడపిల్లలను పెంచి పోషించి చదివించే స్తోమత లేనందున పుట్టిన 14 రోజులకు ఇట్టి ఆడ శిశువును మధ్యవర్తుల ద్వారా హైదరాబాద్‌కు చెందిన పిల్లలు



లేని జంటకు శిశువును కండ మండల కేంద్రంలోనే తమ కన్న కూతురిని అమ్మడం జరిగిందని విచారణలో భూక్య భీమా, చిన్ని అనే దంపతులు తెలిపారు. ఇట్టి సంఘటనపై గ్రామస్తులను సంబంధిత లైన్ డిపార్ట్మెంట్స్ జిల్లా బాలల పరిరక్షణ విభాగం లీగల్ ఆఫీసర్ ఐసీడీఎస్ సూపర్వైజర్, సోషల్ వర్కర్లు, చైల్డ్ హెల్ప్‌లైన్ సభ్యులు స్థానిక పోలీస్ సిబ్బంది, సంయుక్తంగా ఈ విచారణ నిర్వహించారు. ఒక కన్నతల్లిదండ్రులు తెలిపిన వాస్తవ విషయాలన్నీ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి చరవాణి ద్వారా తెలియజేయడం జరిగింది. వారి ఆదేశం మేరకు సదరు శిశువును తీసుకెళ్లిన మధ్యవర్తులు అదే విధంగా శిశువు అక్రమ విక్రయం చేసిన కన్న తల్లిదండ్రులు, ఇందులో పాలుపంచుకున్న మధ్యవర్తులు అందరికీ బాలల పరిరక్షణ చట్టాలపై కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. అనంతరం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వరంగల్ ఆదేశాల మేరకు వీరందరిని నేడు బాలల పరిరక్షణ సమితి వారి ముందు హాజరవ్వాలని వ్రాతపూర్వకంగా ప్రమాణం చేశారు. అదేవిధంగా ఇట్టి సంఘటనలపై పూర్తి విచారణ చేపట్టి చట్టరిత్యా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఐసీడీఎస్ సూపర్వైజర్, లిఖితపూర్వక ఫిర్యాదులు చేయడం జరిగిందని బృందం సభ్యులు తెలిపారు. అనంతరం హాజరైన గ్రామస్తులతో మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ జిల్లాలో ఈ మండలంలో ఈ గ్రామంలో బాలల హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టరిత్యా కఠిన చర్యలు ఉంటాయని ఇలాంటి వాటికి పాల్పడవద్దని హెచ్చరించారు.

## ప్రజావాణీలో వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలి



భూపాలపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త
జిల్లాలోని ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రజావాణి కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన 35 ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే పెద్ది



నెక్కొండ, డిసెంబర్ 12, ప్రభాతవార్త
గ్రామీణ ప్రాంతాలు పట్టణాలకు దీటుగా అన్ని రకాల సౌకర్యాలతో ముందుకు పోవడమే ప్రభుత్వ లక్ష్యమన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం నెక్కొండ మండల ప్రజలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నెక్కొండ మండలంలోని 23 రోడ్లను 31 తండాలను కలుపుతూ రూ.22.30కోట్ల నిధులతో 54 కిలో మీటర్ల మేర బీటీ రోడ్లను నిర్మించుటకు జీవో తీసుకు వచ్చిన సందర్భంగా ఈ రోడ్లన్నింటిని టెంటర్ ప్రక్రియ పూర్తి కాగానే రాభోయే నాలుగు నెలల్లో నిర్మించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ గిరిజనులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ పోడు భూములకు పట్టాలు ఇవ్వడమే కాకుండా పది శాతం రిజర్వేషన్ కూడా కల్పించడం జరుగుతుందని ఈ రకంగా గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడంలో తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందన్నారు. రోడ్ల మంజూరికి సహకరించిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు, జిల్లా మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, పెద్ది సుదర్శన్‌రెడ్డిలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రమేష్, జడ్పిటిసి సరోజ, ఫ్యాక్స్ చైర్మన్‌లు మారం రాము, జలగం సంపత్‌రావు, గంట దామోదర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య, తహసీల్దార్ వెంకన్న, ఎంపిడివో సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమీషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన తూర్పు ఎమ్మెల్యే



పోచమ్మమైదాన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త
వరంగల్ పోలీస్ కమీషనరేట్ నూతన పోలీస్ కమీషనర్‌గా ఇటీవల నియమితులై పదవీ బాధ్యతలు స్వీకరించిన ఏవి రంగనాథ్ ఐపీఎస్‌ను హన్మకొండలోని పోలీస్ హెడ్ క్వార్టర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కటుంబాన్ని పరామర్శించిన దొంతి

నర్సంపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త
కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు ముత్తోజిపేట కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ బూర సుమన్‌గౌడ్ తండ్రి వెంకట్రాంనర్సయ్య నేడు అకాలంగా మృతిచెందగా మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళ్లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ కమీషనర్‌ను కలిసిన నగర మేయర్



పోచమ్మమైదాన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త
వరంగల్ పోలీస్ కమీషనరేట్ నూతన పోలీస్ కమీషనర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఏవీ రంగనాథ్‌ను నగర మేయర్ గుండు సుధారాణి సోమవారం హన్మకొండలోని పోలీస్ హెడ్ క్వార్టర్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఇరువురు నగరానికి సంభందించిన వివిధ అంశాలపై చర్చించడం జరిగింది.

# రోడ్ల మరమ్మత్తులను వేగవంతం చేయాలి

**- ధాన్యం కొనుగోళ్లను సమర్ధవంతంగా నిర్వహించాలి - సమగ్రాభివృద్ధికి అధికారులు కట్టుబడి పనిచేయాలి - రాష్ట్ర గిరిజన, మహిళా, శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్**



మహబూబాబాద్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:
ఏజెన్సీ ప్రాంతంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలని రాష్ట్ర గిరిజన, మహిళా, శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో రోడ్ల భవనాలు, పంచాయితీ రాజ్, గిరిజన సంక్షేమం, ధాన్యం కొనుగోళ్లు, డబుల్ బెడ్ రూం ఇళ్లు, పోడు భూముల పట్టాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ కె. శశాంక అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయితీ తండాలలో డ్రైనేజీలు, రోడ్ల ప్రతిపాదనలు పంపాలన్నారు. అదేవిధంగా ఇల్లందు నుండి పాకాల వెళ్లే రహదారిలో బ్రిడ్జి నిర్మాణాలను త్వరగా చేపట్టాలన్నారు. కురవి నుండి జంగిలిగొండ, గార్ల రాంపూర్ బ్రిడ్జి, భూపతిపేట నుండి కొత్తగూడ వెళ్లే రహదారిలో మంజూరైన బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి అందు రైతుల వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలుచేసి రైతు ఖాతాలో నేరుగా డబ్బులు పడేవిధంగా చూస్తుందన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ పంచాయితీ రాజ్ ఆధ్వర్యంలో రహదారులు మరమ్మతులు భారీగా ఉన్నాయని వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రధానంగా చిన్ననాగారం నుండి ఎర్రబెల్లి గూడెం రోడ్డు నిర్మాణంను వెంటనే చేపట్టాలన్నారు. పోకల తండ కల్వర్టు ఇటీవల పడిన భారీ వర్షాల కారణంగా కూలిపోవడంతో మరమ్మత్తులు చేయాలన్నారు. మిషన్ భగీరథ కనెక్షన్‌లో ట్రయల్ రన్ నిర్వహించిన తర్వాతనే పైప్ లైన్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎం. డేవిడ్, జెడ్పీ సీఈవో రమాదేవి, సన్యాసయ్య, ఇంజనీరింగ్ అధికారులు తనేశ్వర్, సురేష్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.